## సేవాలాల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

-పరిగి ఎమ్మెల్యే టిఆర్ఆర్

**చౌడాపూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం చౌడపూర్ మండలంలోని మక్తవెంకటాపూర్‌గ్రామంలో బంజారాల ఆధ్యాత్మికగురువు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు, సేవాలాల్,మరియమ్మ దేవాలయాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, సంత్ సేవాలాల్ తన బోధనల ద్వారా బంజారా జాతి అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. బంజారాల కొరకు పరిగి పట్టణంలో 2 కోట్ల రూపాయల వ్యయంతో బంజారాభవన్ నిర్మిస్తున్నామని, కుల్కచర్ల మండలకేంద్రంలో 1000గజాలలో బంజారాభవన్ నిర్మిస్తామని తెలిపారు. గిరిజనతాండాలకు 20కోట్ల రూపాయలతో రోడ్లునిర్మించాలని, రాబోయేరోజుల్లో అన్నితాండాలకి రోడ్లు, మురికికాలువలు,సిసిరోడ్లను పూర్తిచేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**షాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ప్రస్తుత వేసవికాలంలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని మిషన్‌భగీరథ చేవెళ్ల డిఈ వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం ఎంపిడిఓ అపర్ణ అధ్యక్షతన నిర్వహించిన అధికారుల సమీక్ష సమావేశంలో డిఈ పాల్గొని మాట్లాడారు. వేసవికాలం ప్రణాళికపై అన్ని గ్రామపంచాయతీలవారీగా త్రాగునీటి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీలో మోటార్స్ రిపేర్ చేయించాలని, ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి ప్రజలకు నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపివో శ్రీనివాస్, మిషన్‌భగీరథ ఏఈలు చంద్రమోహన్, ప్రపుల్‌కుమార్, అన్ని గ్రామపంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్



సేవాలాల్ జయంతివేడుకల్లో పాల్గొన్న ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, ఫిబ్రవరి 15. ప్రభాతవార్త:**

భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకుని జీవిస్తున్న జీవిస్తున్న గిరిజనులు బాధల నుండి బయటపడే రోజు త్వరలోనే వస్తుందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మేడ్చల్ మండలంలోని బొల్లారం తండాలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీ ఈ సందర్భంగా తండాలో ఏర్పాటు చేసిన సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పుట్టి దేశంలో ఉన్న 12 కోట్ల మంది బంజారులకు సేవాలాల్ మహారాజ్ ఆరాధ్యుడై, వారికి నడవడిని అందించి దిక్సూచిగా నిలిచారని అన్నారు. ప్రధానమంత్రి మోడీ మనగౌరవం కాపాడేలా అనేకచర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈజాతి గొప్పతనం గురించి, జాతి సమస్యల గురించి మోడీకి పూర్తి అవగాహన ఉందని, గిరిజనులు సంస్కృతిని, గౌరవాన్ని కాపాడటం కోసం వేలకోట్లతో మహారాష్ట్రలో పెద్ద స్ఫూర్తి కేంద్రాన్ని ప్రధాని ఏర్పాటు చేశారని అన్నారు. ఆదివాసీ గిరిజనమహిళను దేశ రాష్ట్రపతిని చేసారని చెప్పారు. ఈమధ్యనే సాంస్కృతికశాఖ మంత్రిని కలిసి సేవాలాల్ మహారాజు జయంతిని అధికారికంగా జరపాలని విజ్ఞప్తి చేశామని చెప్పారు. జాతి ఔన్నత్యంకోసం, సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా ముందు బాగాన ఉంటామని పేర్కొన్నారు. మీసంస్కృతి, చరిత్ర. భవిష్యత్తు తరాలకు అందించేందుకు భారతీయజనతాపార్టీ మీకు అండగా ఉంటుందని, మీరు గెలిపించుకున్న బిడ్డగా మీ ఊరువాడిగా మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన జిల్లా అధికారి, బిజెపి మేడ్చల్‌జిల్లా మాజీ అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు జగన్‌గౌడ్, మాజీసర్పంచ్‌లు మాంగ్యానాయక్, చందర్‌నాయక్, నాయకులు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల్ అభివృద్ధికి ఎంపి రాజేందర్‌కు వినతి



ఎంపి రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మాజీసర్పంచ్ యాదగిరియాదవ్ తదితరులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

గురుకుల్ విద్యాసంస్థ సమగ్ర అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసి పూర్వవైభవంగా తీసుకురావడానికి సహకరించాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదవ్, గురుకుల్ పూర్వవిద్యార్థులు శనివారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్ర ం అందజేశారు. గురుకుల్ పూర్వవైభవం కోసం చేపట్టిన ఉత్తరాల ఉద్యమం శనివారంతో 17వ రోజులకు చేరగా మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో గురుకుల్ పూర్వవిద్యార్థులు ఎంపీ ఈటల నివాసానికి వెళ్లి కలిశారు. ఎంతో ఘన చరిత్ర కల్గిన గురుకుల్‌కు వందల కోట్ల రుపాయాల ఆస్తులు ఉన్నాయని దేవాదాయశాఖ ఆధీనంలో ఉండగా ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిర్వహణ లేక శిథిలావస్థకు చేరిందని అధ్యాపకులు, విద్యార్థులు సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయించి గురుకుల్ అభివృద్ధికి కృషి చేయాలని వారు ఎంపీకి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కంది ప్రేమ్‌కుమార్, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బసవరాజుగౌడ్, బచ్చు నగేశ్, సార శ్రీనివాస్‌గౌడ్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-తాండూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శివలీల




న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయమూర్తి శివలీల

**యాలాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తాండూరు మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి శివలీల పేర్కొన్నారు. శనివారం తాండూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యాలాలమండలం అగ్గనూర్‌గ్రామ జిల్లాపరిషత్ హైస్కూల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోర్టు న్యాయమూర్తి శివలీల హాజరై మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులకు ప్రాథమికదశలోనే చట్టాలపై అవగాహనకల్పిస్తే మెరుగైన సమాజనిర్మాణం సాధ్యమని ఆమె అభిప్రాయం వ్యక్తంచేశారు. రోడ్డుప్రమాదాలు జరగకుండా ప్రజల్లో అవగాహనకల్పించాలని సూచించారు. ప్రస్తుతం సమాజంలో మైనర్లపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆందోళన కల్గిస్తున్నాయని పోక్సో చట్టంపై అవగాహనకల్పించి మైనర్‌బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను నివారించే దిశగా చర్యలుచేపట్టడం అందరిబాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో తాండూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు, పోలీస్‌శాఖాధికారులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్‌గా రాజశేఖర్

**షాద్‌నగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**

షాద్‌నగర్ నియోజకవర్గ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్‌గా షాద్ నగర్‌కుచెందిన తమగొండ రాజశేఖర్‌ను నియమిస్తూ గ్రీన్‌ఇండియాఛాలెంజ్ ఫౌండర్ మాజీఎంపి జోగినపల్లి సంతోష్ తెలిపినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్, ఫౌండర్ జోగినపల్లి సంతోష్, గ్రీన్‌ఇండియాఛాలెంజ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ ఫకీర్‌టెక్యాలో శనివారం బంజారాల ఆరాధ్యదైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జగదాంబదేవిసహిత సంత్‌సేవాలాల్ మహారాజ్ ఆలయంలో భోగ్-భండార్ ఉత్సవాన్ని జరిపారు. మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ ముఖ్యఅతిధిగా విచ్చేసి సేవాలాల్ దర్శించుకొని పూజలుచేశారు. తండా నాయకులు మహేశ్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ రూప్‌సింగ్ నాయక్, వడ్త్య రాజునాయక్, కార్‌బారి హుస్సేనానాయక్, రామావత్ అమర్‌సింగ్‌నాయక్, మాజీ వార్డుసభ్యులు నానవత్ సురేశ్‌నాయక్, జయందర్‌నాయక్, చాందీనాయక్, రాణిచందర్‌సింగ్, నాయకులు వడ్త్య జగన్‌నాయక్, నానావత్ అశోక్‌నాయక్, శివాజీనాయక్, దేవేందర్ నాయక్, సురేశ్, శివరాజ్, వినోద్, కార్తీక్, చిట్టిబాబు, హీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం

**కీసర, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి భవిష్యత్తుకు పదవతరగతి పునాది లాంటిదని మేడ్చల్ జిల్లాకలెక్టర్ గౌతం అన్నారు. శనివారం మండలంలోని బోగారంగ్రామంలోని ఖైరతాబాద్, అంబర్‌పేట, మేడ్చల్‌లకు కలిపి నిర్వహిస్తున్న మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ (బాలుర) స్కూల్, జూనియర్ కాలేజీని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల,క్రమశిక్షణతో పదవతరగతిలో విజయంసాధించి భవిష్యత్తులో ఏమిచదవాలి అనేలక్ష్యాన్ని ఏర్పరచుకుని ఆదిశగా ముందుకువెళ్లాలని విద్యార్థులకు సూచించారు. పదవతరగతిలోని ప్రతివిద్యార్థితో ముచ్చటించారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏగ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడిచదివి మంచిమార్కులు సాధించాలని విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. భోజనశాలలో టేబుళ్లు,కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటుచేయాలని కలెక్టర్ ప్రిన్సిపల్‌కి సూచించారు. అవసరమైన మరమ్మతులు చేయించేందుకు అయ్యేఖర్చులను యాజమాన్యానికి ఇచ్చే అద్దెలో కొంచెంకొంచెం మినహాయించి మరమ్మతులు చేయించాలని నిర్వాహకులకు తెలిపారు. స్కూల్‌లోని వంటశాలను, స్టోర్‌రూంను కలియతిరిగి పరిశీలించారు. స్టోర్‌రూంలోని వంట సామగ్రిని పరిశీలించి తడిలేకుండా సామాగ్రిని నిలువ ఉంచాలని కలెక్టర్ స్టోర్ ఇంఛార్జిని ఆదేశించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా అని అడిగి



కళాశాలలో వంటలను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతం

తెలుసుకున్నారు. ఈరోజు మెనూలో ఏమి వండారని వంటను పరిశీలించారు. స్కూల్, కాలేజీ కలిపి మొత్తం ఎంతమంది విద్యార్థులున్నారని ఇంటర్‌లో ఏఏ గ్రూపులు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఫస్ట్ ఫేజ్ జెఈఈలో 89శాతం సాధించిన తరుణ్‌ని అభినందించారు. తరుణ్‌కి అవసరమైన స్టడీమెటీరియల్‌ను అవసరమైతే చేయూతనివ్వాలని ప్రిన్సిపల్‌ని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, తహసీల్దార్ అశోక్‌కుమార్, ఇంఛార్జి ప్రిన్సిపల్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు చేయూత

-జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



చిన్నారులకు ఖాతాబుక్‌లు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**

జిల్లాలోని కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం గోకాఫసల్వాద్ గ్రామంలో 2017 సంవత్సరంలో పిడుగుపడి తల్లిదండ్రులు (వెంకటప్ప, గోవిందమ్మ) ఇద్దరినీ కోల్పోయిన ఇద్దరుచిన్నారు లకు ప్రభుత్వం అందజేసిన రూ.10లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ ఖాతాపుస్తకాలను జిల్లాకలెక్టర్ ప్రతీక్‌జైన్ చిన్నారులకు అందజేశారు. శనివారము కలెక్టర్ ఛాంబర్‌నందు గోకాఫసల్వాద్ గ్రామంలో తల్లినీ, తండ్రినీ కోల్పోయి అనాథలుగా మిగిలిన చిన్నారులు పవన్, అర్చన చిన్నారులకు చేయూత నందించేందుకు ప్రభుత్వం రూ.10లక్షల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయడం జరిగిందని, ఖాతాలో ప్రతినెల వచ్చే వడ్డీ డబ్బులు నెలవారి ఖర్చుల కోసం వారిఖాతాలో జమ అయ్యే విధంగా ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ తెలిపారు. సెంట్రల్ డిపార్టు మెంటు స్పాన్సర్ స్కీం ద్వారా ప్రతీ నెల వచ్చే రూ.4వేలు కూడా వారిఖాతాలో జమచేయడం జరుగుతుందని తెలిపారు. చిన్నారులు బాగా చదువుకోవాలని, నోట్‌బుక్స్, పెన్నులు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి, డి-సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్య, అభ్యాసం నుండే జ్ఞానం

-జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

జ్ఞానం వయస్సునుండి కాదు, విద్య, అభ్యాసం నుండి వస్తుందని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి అన్నారు. ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులకు 15రోజులపాటుగా మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి జిల్లా పోలీస్ పరేడ్‌గ్రౌండ్‌నందు ఏర్పాటు చేసిన "మొబిలైజేషన్" ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీస్ ప్రాథమికశిక్షణలో ఇచ్చినటువంటి శిక్షణను, నిర్వర్తించాల్సిన విధులలో ఎలాంటి లోటుపాటులు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రతలు, చేయకూడని పనులగురించి, పోలీస్ మాన్యువల్‌లో ఉన్నవిధంగా తమ కర్తవ్యవిధులను నిర్వహించడానికి పోలీస్ అధికారులలో నూతన ఉత్తేజం తీసుకోరావడానికి జిల్లా ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ అధికారులకు మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ద్వారా ఏఆర్ పోలీస్ అధికారులకు ప్రాథమికశిక్షణ (బేసిక్ ట్రైనింగ్)లో శిక్షణ ఇచ్చినటువంటి పరేడ్, ఫైరింగ్, లాఠీ డ్రిల్, మాబ్ ఆపరేషన్ డ్రిల్, ఇండోర్ తరగతులు మొదలగు అంశాల పట్ల ప్రతి సంవత్సరం 15రోజులపాటుగా అన్ని రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ అధికారులందరూ ఈకార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని, ప్రాథమికశిక్షణలో నేర్చుకున్న విషయాలను మళ్ళీ గుర్తుచేసుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు నిరంతరం ఏదైనా కొత్తవిషయాలను నేర్చుకొనే అల



మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

వాటు చేసుకోవాలని, ప్రతి ఒక్క సిబ్బంది ఈకార్యక్రమం ద్వారా వారివిధులకు సంబంధించి అన్ని విషయాలను మరొకసారి క్లుప్తంగా నేర్చుకోవాలని అన్నారు. ప్రతి పోలీస్ అధికారి క్రమశిక్షణతో ఉంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ శాంతిభద్రతల పరిరక్షణలో వానివంతు పాత్రను పోషించాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ టివి.హనుమంత్‌రావు, ఏఆర్ డిఎస్‌పి వీరేశ్, ఆర్ఐ లు డేవిడ్, అంజాత్ పాషా, ఆర్ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప సంఘసంస్కర్త



ఎమ్మెల్యే ముందు నృత్యం చేస్తున్న గిరిజన మహిళలు

**పెద్దేముల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

సంత్ సేవాలాల్ మహరాజ్ గొప్ప సంఘసంస్కర్త అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. శనివారం పెద్దేముల్ మండలం జయరాంతాండాలో ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాప్రభుత్వంలో బంజారా సోదరులకు పెద్దపీట వేస్తూ బంజారా ఆరాధ్యదైవంగా కొలిచే సేవాలాల్ మహరాజ్ జయంతికి ప్రతి నియోజకవర్గానికి రూ. 2.84 లక్షలు కేటాయించడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన మొదటి సంవత్సరమే తాండూరులో బంజారాభవన్‌కు శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. సమస్త జీవకోటి మాతృరూపంగా భావించే అమ్మ భవానీమాతను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బోధించాడని అన్నారు. సంత్ సేవాలాల్ మహరాజ్ యావత్తు బంజారా సోదరులను ఏకతాటిపైకి తీసుకొచ్చిన గొప్ప మహానుభావులని అన్నారు. జంతుబలి, మద్యపానం, ధూమపానాలకు వ్యతిరేకంగా బోధనలు చేసి ఎంతోమందిని సన్మార్గంలో నడిపిన ఆదర్శ పురుషుడు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు. నియోజకవర్గంలోని తాండాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10కోట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమంలో తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్, మార్కెట్‌కమిటీ చైర్మెన్ అంజయ్య, పిసిసి ప్రధానకార్యదర్శి ధారాసింగ్, టిపిసిసి మైనార్టీ కన్వీనర్ యండి.రియాజ్, మాజీఉపాధ్యాక్షులు జితేందర్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రామ్ నాయక్, బాబుసింగ్, డివై నర్సిములు, బిజేపి జల్లా ప్రధానకార్యదర్శి ఉప్పరి రమేష్, బంటారం భద్రేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు సరిపడా బస్సులు నడుపుతాం



కీసరగుట్ట బస్‌స్టాండ్‌ని పరిశీలిస్తున్న రీజనల్ మేనేజర్ రాజశేఖర్

**కీసర, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట భవానీరామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు నగరంలోని వివిధ డిపోల నుండి సరిపడా బస్సులను నడుపుతామని సికింద్రాబాద్ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. శనివారం కీసరగుట్టలోని బస్‌స్టాండ్‌ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రికి కుషాయిగూడ డిపోలతో పాటు నగరంలోని అన్నిడిపోలనుండి బస్సులను నడుపుతామన్నారు. కొత్తగా కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహలక్ష్మీపథకం ఈమహాశివరాత్రికి వర్తిస్తుందన్నారు.కార్యక్రమంలో ఆర్‌ఎం జిహెచ్‌జడ్ శ్రీనివాస్, డిప్యూటీరీజనల్ మేనేజర్ భీంరెడ్డి, కుషాయిగూడ డిఎం మహేష్, కంటోన్‌మెంట్, రాణిగంజ్, హకీంపేట్, ఉప్పల్, చెంగిచర్ల డిపోల డిఎంలు, అసిస్టెంట్ మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన కర్ణాటక ఎడ్యుకేషన్,హెల్త్ మినిస్టర్



కర్ణాటక మినిస్టర్‌కు సన్మానం చేస్తున్న కాంగ్రెస్‌పార్టీ యూత్‌నాయకులు

**దౌల్తాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

దౌల్తాబాద్ మండలంలోని గోకఫస్లావాద్‌గ్రామంలో శుక్రవారంరోజు శివాలయ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్ణాటక రాష్ట్ర ఎడ్యుకేషన్, హెల్త్‌మినిస్టర్ శరణ్‌ప్రకాష్‌పటీల్ పాల్గొన్నారు. కార్యక్రమంలో మండలంలోని వివిధపార్టీల నాయకులు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సొంత డబ్బులతో బోర్‌వెల్ ఏర్పాటు



బోర్‌వెల్ ఏర్పాటుచేయిస్తున్న మాజీకౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్

**శంషాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

శంషాబాద్ పురపాలకసంఘం పరిధిలోని 11వవార్డులోని హనుమాన్ ఆలయం వద్ద తవ్వించిన కొత్త బోరుబావికి స్థానిక మాజీకౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్‌గౌడ్ బోర్‌వెల్ బోర్‌మోటర్‌ను సొంతడబ్బులతో ఏర్పాటుచేయించారు. 11వ వార్డులోని ఏసమస్య అయినా నేనున్నానని ముందుకొచ్చి సొంత నిధులతో పారేపల్లి శ్రీనివాస్‌గౌడ్ బోర్‌మోటర్ ఫిటింగ్ చేయించడం పట్ల పలువురు సంతోషం వ్యక్తంచేశారు. మున్సిపాలిటీ ద్వారా స్టాటరు వైరు ఇప్పించడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో నర్సింగ్‌యాదవ్ పారేపల్లి నరేందర్, బద్రి, సాయి, రాజు, నవీన్‌లు పాల్గొన్నారు.

## వారికి ఉద్యోగం లభించింది

**బషీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

గతకొన్ని ఏళ్లనుండి ఎన్నోపోరాటాలు కొనసాగిస్తూ పట్టువిడవని విక్రమార్కులుగా 2008 డిఎస్సిబాధితులకు మోక్షం లభించిందని బషీరాబాద్ మండల పిఆర్‌టియుటిఎస్ అధ్యక్షులు నర్సింహరెడ్డి అన్నారు. బషీరాబాద్ మండలానికి 14మంది నూతన ఉపాధ్యాయులను కేటాయిస్తూ జిల్లా విద్యాధికారిణి నియామక పత్రాలను అందజేసినట్లు నర్సింహరెడ్డి తెలిపారు. నియామక పత్రాలు అందుకున్న 14మంది ఉపాధ్యాయులకు పిఆర్‌టియుటిఎస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న ఉపాధ్యాయులు సోమవారంనుండి విధులకు హాజరవుతారని తెలిపారు.

## బాలరాముడి దర్శించుకున్న కవ్వగూడవాసులు

**శంషాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

రెండవసారి అయోధ్య రామయ్యను కవ్వగూడగ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు రోడ్డ నాగేష్‌ముదిరాజ్ దర్శనం చేసుకున్నారు. మొదటిసారి 1992 లో కరసేవక్‌సంఘ్‌లో పాల్గొన్న నాగేష్ రెండవసారి 2025లో దర్శించుకున్నారు. మాజీఉపసర్పంచ్ కృష్ణ, యదయ్య, నరసింహ, అమర్, గణేష్, బాలరాజు, మాణిక్‌రావు, ఈశ్వరయ్య, బాలరాజ్, పవన్‌లు ఉన్నారు.

## గడ్డివాము దగ్ధం

**షాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

గడ్డివాము దగ్ధమైన సంఘటన మండలపరిధిలోని కపర్వగూడ గ్రామంలో శనివారం వెలుగుచూసింది. బాధితరైతు అశోక్ తెలిపినకథనం ప్రకారం, పొలంవద్ద ఉన్న గడ్డివాముకు శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారన్నారు. ఈమేరకు షాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు.

## ఎరుమల్లెవాగులో తేలిన గుర్తుతెలియని శవం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**

ఒగుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఎరుమల్లెవాగులో లభ్యమైందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పందిరి పరశురాం తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ గుంటిగూడెం సమీపంలోని ఎరుమల్లెవాగులో శనివారం ఒశవం తేలిందని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘట్‌కేసర్ సిఐ పరశురాం సిబ్బందితో చేరుకొని వాగునీటి నుంచి మృతదేహాన్ని బయటకు తీయించి పరిశీలించారు. మృతుడు 40నుంచి45 సంవత్సరాలు ఉంటాడని, తెల్లటి బనియన్ ధరించి ఉన్నాడని రెండునుంచి మూడురోజుల క్రితం మృతిచెందినట్లు కుళ్లిపోయి కనిపిస్తుందని తెలిపారు. మృతునికి సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని తగిన ప్రోత్సాహక బహుమతి అందిస్తామని పోలీసులు తెలిపారు. ఇన్‌స్పెక్టర్-8712662178, సబ్‌ఇన్‌స్పెక్టర్-8712662184, పోలీస్‌స్టేషన్-8712662705లకు సమాచారం ఇవ్వాలని సిఐ సూచించారు.

## వేసవిలో నీటి ఎద్దడి రాకుండా పని చేయాలి : శరత్‌చంద్ర




బండ్లగూడ కార్పొరేషన్ కార్యాలయంలో జల మండలి అధికారులతో సమావేశమైన కమీషనర్ శరత్‌చంద్ర.

**నార్సింగి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** వేసవి కాలంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రణాళికబద్ధంగా పని చేయాలని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. శనివారం కార్పొరేషన్ కార్యాలయంలో జల మండలి అధికారులు, కార్పొరేషన్ అధికారులతో నీటి సమస్యపై సమీక్షా సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా శరత్‌చంద్ర మాట్లాడుతూ ఈ సారి ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని, వాతావరణ శాఖ పేర్కొన్నదని తెలిపారు. వేసవి ప్రారంభంలోనే చాలా మంది బోర్లు ఎండిపోయి, నీటి కటకట ప్రారంభమైందని పలువురు నాయకులు నా దృష్టికి తీసుకు వచ్చారన్నారు. ఇప్పుడే సమస్య ఇలా ఉంటే వచ్చే మూడేళ్ల తీవ్రత పెరిగే అవకాశం ఉందని, ఈ అంశంపై జల మండలి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నీటి సమస్య రాకుండా పని చేయాలన్నారు. వేసవి కాలంలో నీటి వాడకం కూడా పెరుగుతుందని, ఇప్పుడు వస్తున్న నీటి క్వాంటిటిని రెట్టింపు చేసి సరఫరా చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నీటి సమస్యను నిలవరించి తీరాల్సిందేనని, అందుకు ఇప్పటి నుంచే సరైన ప్రణాళికలు రూపొందించుకొని పనులు చేయాలని కమీషనర్ శరత్‌చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జల మండలి జిఎం మహేందర్‌నాయక్, డిజిఎం మహేశ్వర్, మేనేజర్ శ్రీనివాస్, డిఇఇ యాదయ్య, మేనేజర్ మంజుల, ఆర్‌ఓ శివకుమార్, ఏఈఈ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదును సద్వినియోగం చేసుకోండి : కమిషనర్ ప్రదీప్ కుమార్

**నార్సింగి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం మరోమారు సమగ్ర కుటుంబ సర్వే వివరాలు నమోదు చేసుకునే అవకాశంను కల్పించిందని, గతంలో వివరాలు ఇవ్వని వారు ఇప్పుడు సమాచారం ఇచ్చి ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలని మణికొండ కమీషనర్ ప్రదీప్ కుమార్ పేర్కొన్నారు. ఈ సర్వేకు సంబంధించిన దరఖాస్తు ఫారములు మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని, ఈ నెల16.వ, తేదీ నుంచి 28.వ, తేదీ వరకు ఉదయం 9.గంటల నుంచి సాయంత్రం 5.గంటల వరకు సర్వే వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. వివిధ కారణాలతో గత సర్వేలో తమ వివరాలు ఇవ్వలేని ప్రజలు ఈ సారి తప్పకుండా నమోదు చేయించుకోవాలని కమీషనర్ సూచించారు. ఈ వివరాల ఆధారంగానే ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పతకాలు వర్తింపచేయడం జరుగుతుందని వివరించారు.

## 22వేల ఆర్టిజన్లను పర్మినెంట్ చేయాలి

**ఎఐటియుసి నేత ఎస్.బాల్‌రాజ్ డిమాండ్**

**సైఫాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ శాఖలోని పనిచేస్తున్న 22 వేల ఆర్టిజెన్లు, సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.బాల్‌రాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వారంతా ఈనెల 20వ తేదీన విద్యుత్ సౌదాని ముట్టడించి, పర్మినెంట్ ఆర్డర్ ఇచ్చేంత వరకు తిష్టవేసి ఉంటారని, హైదరాబాద్ నగరాన్ని దిగ్బంధం చేస్తారని ఆయన హెచ్చరించారు. సంవత్సరాలు తరబడి ఇంజనీర్ల కింద ఆర్టిజెన్లు పనిచేస్తున్నారని, వారిలో మేజార్టిగా ఇంజనీరింగ్ చేసిన వారున్నారని, నైపుణ్యం కలిగి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నారని ఆయన శనివారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## వర్గీకరణకు చట్టబద్ధత చేసే కుట్రను మాల జాతి అడ్డుకోవాలి

**సైఫాబాద్, ఫిబ్రవరి 15 ప్రభావార్త:** ఎస్సీ వర్గీకరణకు మార్చి మాసంలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో సిఎం రేవంత్‌రెడ్డి చట్టం చేసేందుకు కుట్రపన్నుతున్నారని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డా.వి.ఎల్.రాజు, ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఛైర్మన్ వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. ఈ కుట్రలను మాలలు, దళితులు అడ్డుకోవాలని, లేకపోతే మాల జాతికి భవిష్యత్తు లేదని భానిసత్వం తప్పదని శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు హెచ్చరించారు. రాజ్యాంగం కల్పించిన ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్‌ల హక్కుల రక్షణ కోసం పోరాటం చేస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు మోసం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి, ఎస్సీ సబ్ కమిటీ ఛైర్మన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. వర్గీకరణకు చట్ట బద్ధత కల్పించే కుట్రను మాల ప్రజా ప్రతినిధులు అడ్డుకోవాలని, లేని పక్షంలో వారిని మాల సమాజం క్షమించదని హెచ్చరించారు.

## పార్టీ మరింత బలోపేతం చేస్తాం : ఉమామహేందర్



కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌ను కలిసిన గోల్కొండ జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు టి.ఉమామహేందర్

**గోషామహల్, ఫిబ్రవరి 15ప్రభాతవార్త:** గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులుగా నియమితులైన టి.ఉమామహేందర్ మర్యాద పూర్వకంగా జిహెచ్‌ఎంసి ఫ్లోర్‌లీడర్ గొంటి శంకర్‌యాదవ్‌ను కలిశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ గొంటి శంకర్ యాదవ్ నూతన అధ్యక్షులుగా నియమితులైన టి. మహేందర్‌కుమార్‌ను శాలువ కప్పి సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి గోల్కొండ జిల్లా బిజెపి అధ్యక్షులు నియమించడం పట్ల మరింత భాద్యత పెంచిందన్నారు. జిల్లాలోని సీనియర్ బిజెపి నాయకులను సూచనలు, సలహాలు తీసుకుని పార్టీని మరింతబలోపేతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టి.కునాల్‌రావు, విజయ్‌సింగ్, పి.ముఖేష్, గోపాల్‌చారి, విశాల్‌తివారి, కె.సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 6న శ్రీరామనవమి శోభయాత్ర



**బేగంబజార్, ఫిబ్రవరి 15ప్రభాతవార్త:** సీతారాంబాగ్‌లోని రామ మందిరం నుండి ఏప్రిల్ 6వ తేదిన శోభయాత్రనునిర్వహించడం జరుగుతుందని భాగ్యనగర్ శ్రీరామనవమి చైర్మన్ డాక్టర్ భగవంత్‌రావు, ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాఠీలు తెలిపారు. భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి చైర్మన్‌గా భగవంత్‌రావు అధ్యక్షతన హస్మత్‌గంజ్‌లో కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీతారామబాగ్‌లోని రామమందిరం నుంచి వేలాది మందిగా తరలి వచ్చే రామ భక్తులతో శ్రీరాముని శోభయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. త్వరలోనే బహేతీభవన్‌లో కార్యాలయాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలోఉత్సవ సమితి కమిటి సభ్యులు మాజీ కార్పొరేటర్ మెట్టువైకుంఠం, మహేందర్‌వ్యాస్, వై.బాబుగురు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



పర్వత్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీశ్రీశ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్.



మడ్‌పోర్ట్‌లో సేవాలాల్ మహారాజ్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్ తదితరులు



సంత్ సేవాలాల్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ జగన్



కిస్మత్‌పూర్‌లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ దృశ్యం



సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న రిజిస్టార్ ప్రొ.జి.నరేష్ రెడ్డి, ప్రొ.మంగునాయక్



సేవాలాల్‌మహారాజ్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవ్‌నాయక్, నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి



లంబాడా మహిళలతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్



మహారాజ్ సేవాలాల్ జయంతి ఉత్సవంలో కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్

## సబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలి

**ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా..**

**దుండిగల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త**

వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టినట్లు విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా పేర్కొన్నారు. దుండిగల్ పురపాలక సంఘం పరిధి భౌరంపేటలో సుమారు రూ.100కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న 220కెవి భారీ విద్యుత్ సబ్ స్టేషన్ ను శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పనులను పరిశీలించి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. సబ్ స్టేషన్‌పరిధి, నూతన లైన్ల ఏర్పాటు తదితర అంశాలపై ఆరా తీసి తగిన సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భౌరంపేటలో నిర్మిస్తున్న 220కెవి భారీ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో చుట్టూ పక్కల 20 కిమీలకు పైగా విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలిపారు. వేసవిలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరగనున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. భౌరంపేటలోనిసబ్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతం



ప్లాన్ పరిశీలిస్తున్న సందీప్ కుమార్ సుల్తానియా

చేసి వేసవికి ముందే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురానున్నారు. పనుల్లో జాప్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను, త్వరితంగా పూర్తి చేయాలని గుత్తేదారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో అలసత్వం వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిజిట్రాన్స్‌కో సిఎండి క్రిష్ణ భాస్కర్, టిజిఎస్పిడిసిఎల్ సిఎండి ఫరూక్‌అలీ, టిజిట్రాన్స్‌కో జెఎండి శ్రీనివాసరావు, టిజిట్రాన్స్‌కో డైరెక్టర్ ట్రాన్స్మిషన్ జగత్ రెడ్డి, మెట్రోజోన్ చీఫ్‌ఇంజినీర్ చిరంజీవి. టిజిఎస్పిడిసిఎల్ సిఇ మేడ్చల్ కామేష్, టిజిట్రాన్స్‌కో ఎస్ఇ రామ్జి, మేడ్చల్ ఎస్ఇ రవికుమార్ పాల్గొన్నారు.

## బిసిని సిఎం చేసి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకోవాలి : యెర్రా కామేష్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి బీసీ లకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేసి బీసీని ముఖ్యమంత్రి చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులగణన పేరుతో బీసీలకు అన్యాయం, అగ్రవర్ణాలకు ప్రయోజనం చేసేలా ఉందని, కులగణన అని అంటూనే వాస్తవాలను వక్రీకరించి బీసీలను మోసం చేస్తుందన్నారు. 50 శాతానికి పైగా ఉన్న బీసీలను 50 శాతానికి లోపుగా చూపించడం 2014 లో 8 శాతం ఉన్న అగ్రవర్ణాలను ఇప్పుడు 15 శాతం చూపించడం ఈడబ్లుఎస్ రిజర్వేషన్లు కాపాడుకోవడానికి ఆడుతున్న డ్రామాలన్నారు. 10సంవత్సరాలలో 21లక్షల పైగా బీసీలు చనిపోయారనడం ఎవర్ని మోసం చేయడానికి అని ప్రశ్నించారు? బిఆర్ఎస్ నేతలు కేటీఆర్, కవితలకు పదవి పోయేసరికి బీసీలు గుర్తుకు వచ్చారని బీసీల మీద బిఆర్ఎస్‌కు అంత ప్రేమ ఉంటే ముందు రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీ లకు ఇవ్వాలని కోరారు. బీసీల మొదటి ద్రోహి బిజెపి పార్టీ అని మొదటి నుండి బీసీ లకు పాలలు



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న కామేష్ తదితరులు

అందకుండా చేస్తుందని విమర్శించారు. 2011 నుండి ప్రపంచంలో జనగణన జరగని దేశం ఎద్దైనా ఉందా అంటే అది ఇండియా మాత్రమే అని ముందు బండి అన్న నరేంద్ర మోడీ ని జనగణన జరిపించాలని కోరాలని పేర్కొన్నారు. అన్ని పార్టీల్లో ఉన్న అగ్రవర్ణ నాయకులు సామాజిక న్యాయాన్ని కలరాయడానికి చేస్తున్న కుట్రలను బీసీ సమాజం తిప్పికొట్టాలాన్నారు. బీసీల పోరాటానికి జేబీపీ పూర్తి మద్దతు తెలియజేస్తున్నదని కామేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు రసపల్లి కళ్యాణ్, చెనిగరావు నిరంజన్ కుమార్, బొనసి అభినయ్, వరుణ్ సాగర్, రాంతేజ, సందరి భాను చందర్.. తదితరులు పాల్గొన్నారు.

## గండిపేటలో వైభవంగా సాగిన ముక్తేశ్వర స్వామి పునఃప్రతిష్టాపనోత్సవాలు

**- ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

**నార్సింగి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** శనివారం గండిపేట గ్రామంలో జరిగిన "ముక్తేశ్వర స్వామి" పునః ప్రతిష్టాపన వేడుకలు వైభవంగా జరిగాయి. పుర ప్రముఖులు వి.ప్రశాంత్ యాదవ్ నాయకత్వంలో సాగిన ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాలు, భక్తుల జయ జయ ధ్వనుల మధ్య యజ్ఞం, యాగం, విగ్రహ ప్రతిష్టాపనలు కన్నుల పండువగా జరిగాయి. గండిపేట గ్రామ ప్రజలంతా ఈ వేడుకల్లో పాల్గొని భక్తిసాగరంలో మునిగితేలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని తెలిపారు. ప్రతీ ఒక్కరూ దేవాలయ దర్శనం ను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. యాంత్రిక జీవనానికి అలవాటు పడ్డ నేటి మనుషులు ఆలయాలను దర్శించుకుంటే శారీరక అలసట తీరి, మానసిక ఉల్లాసం పొందుతారని, నూతనోత్తేజంతో తమ పనులను వేగంగా పూర్తి చేస్తారన్నారు. ఆరోగ్యం రావాలంటే నడక, ప్రాణాయామం, వ్యాయామం, ఆసనాలు చేయాలని, ఆనందం రావాలంటే ఆలయాలను దర్శించుకోవాలని, ఆధ్యా



గండిపేటలో జరిగిన ముక్తేశ్వర స్వామి పునఃప్రతిష్టాపనోత్సవంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్.

త్మిక అంశాలను చదువుకోవాలని తెలిపారు. సంతోషానందాలను ఇవ్వని సంపాదనలు వ్యర్థమని, మన సంపాదన, సంతానంతో మనం సంతోషంగా గడిపే అదృష్టంను కలిగించాలని నిత్యం ఆలయాలకు వెళ్లి దేవుళ్లను ప్రార్థించాలన్నారు. వేడుకలు, పర్వదినాలు అన్నీ మన సంస్కృతి–సాంప్రదాయాలను భావి తరాలకు అందించేందుకు ఉపకరించే వారధులని వివరించారు. మన వారసులకు ఆధునిక విద్యను అందిస్తూనే ఆధ్యాత్మిక విద్యను కూడా ఒంటబట్టించే ప్రయత్నం చేయాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అశోక్ యాదవ్, వెంకటేష్ యాదవ్, రామకృష్ణారెడ్డి, నర్సిహ్మా, నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ వేణుగౌడ్, నాయకులు వినోద్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీసంగమేశ్వరస్వామివారి మహాశివరాత్రి షోడశ వార్షిక బ్రహ్మోత్సవాలు

**నాంపల్లి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన మహిమాన్విత శ్రీసంగమేశ్వరస్వామి, శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీసంగమేశ్వరస్వామి వారి మహాశివరాత్రి, షోడశ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ పి.లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం 24 నుండి గురువారం 27వరకు ఆలయ సంప్రదాయానుసారంగా ఈ ఉత్సవాలు జరుపబడతాయని చెప్పారు. ఈ ఉత్సవాల్లో ప్రతీనిత్య హోమంతోపాటు మహాన్యాసపూర్వక ఏకాదశ, ఏకవార రుద్రాభిషేకాధి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. రోజువారీ పూజల్లో భాగంగా 24 సోమవారం సాయంత్రం 5.30లకు గణపతిపూజ, పుణ్యాహవాచనం, ఋత్విగర్వరణం, మృత్సంగ్రహణం, అంకురారోహణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసము; 25మంగళవారం ఉదయం 8.30 నుండి యాగశాల ప్రవేశం, సోమకుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, మూలమంత్రం, మూర్తిమంత్ర హోమములు, ధ్వజాధి హోమం, ధ్వజారోహణం; రాత్రి 7నుండి భేరిపూజ, భేరి తాడనము, నిత్యహోమం, నిత్యబలిహరణము, నివేదన; 26 బుధవారం మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 4 నుండి మహాన్యాసపూర్వక ఏకాదశవార రుద్రాభిషేకము, 7.30 నుండి ఏకవార రుద్రాభిషేకములు, అర్చనలు; 9 నుండి రుద్రహోమం, మూలమంత్ర మూర్తిమంత్ర హోమం, నిత్యపూర్ణాహుతి, బలిహరణ, నివేదన; రాత్రి 7 నుండి నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ, నివేదన, 8.30 నుండి శివకళ్యాణ మహోత్సవం అనంతరం రథోత్సవములు; 27 గురువారం ఉదయం 9 నుండి అన్నాభిషేకము, 10.30 నుండి మహాపూర్ణాహుతి, ధ్వజావరోహణము, 11 నుండి త్రిశూల స్నానము, కుంభప్రోక్షం, మధ్యాహ్నం 12 నుండి నివేదన, నీరాజనం, మంత్రపుష్పము, ఆశీర్వచనము, వేద పండిత సత్కారం, తీర్థప్రసాద వితరణతో ఉత్సవ పరిసమాప్తి జరుగుతాయని ఈఓ వివరించారు.

## సమస్యలను పక్కదారి పట్టించేందుకే ప్రధాని కులం ప్రస్తావన : ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 15,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో తప్పులతడకగా సాగిన బీసీ జనగణన సమస్యను పక్కదారి పట్టించేదుకే ప్రధాని కులాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెస్తున్నారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆరోపించారు. ప్రధాని మోదీ బీసీ కాదనీ, కన్వర్టెడ్ బీసీ అంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, సీఎం తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం విద్యానగర్‌లోని బీసీ భవన్ లో ఏర్పాటు చేసిన బీసీ సంఘాల ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. బీసీల సమస్యలను పక్కదారి పట్టించేదుకు సీఎం కొత్త ఎత్తుగడ వేశారని, మోడీ బీసీ కాదని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేకుండా ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. రేవంత్ వ్యాఖ్యలు దేశంలోని బీసీలను కించపర్చడం, అవమానపర్చడం వంటిదని, సీఎం వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ ప్రధానిగా గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్గాలు జీర్ణించుకోలేక పోతున్నాయని విమర్శించారు. అత్యున్నతమైన ప్రధాని పదవి బీసీ నేత చేపడితే ఓర్వలేకపోతున్నారని, వాస్తవానికి మోదీ గాండ్ల కులము చెందినవారని దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి జాతీయ బీసీ కమిషన్‌కు రాజ్యాంగ



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, కొండా దేవయ్య తదితరులు

పద్దతి కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు. రాష్ట్రంలో బీసీలు తీవ్ర నిర్లక్ష్యానికి, అన్యాయానికి గురవుతున్నారని, బీసీ జనగణన అసంభద్దంగా చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. బీసీలపై చిత్త శుద్ది ఉంటే వెంటనే రీసర్వే చేయించాలన్నారు. రీసర్వే చేయకుండా ఆన్‌లైన్‌లో చెప్పాలనడం శోచనీయమని, ఇంటింటికి తిరిగి సర్వే చేయాలని 80 ప్రశ్నలు కాకుండా 3 ప్రశ్నలు పెట్టి ఇంటింటి సర్వే చేయించాలని విజ్ఞప్తి చేశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్‌లు పెట్టాలని, కేంద్రం మీదకు తోసి ఊరుకుంటామంటే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు కొండా దేవయ్య, వేముల రామకృష్ణ, రాజు నేత, అనంతయ్య, సతీష్. నిఖిల్ తదితరుల పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచే వరకు ఎవరిని వదిలేదిలేదు

**-సూర్యాపేట జిల్లాకు ధర్మాభిక్షం పేరు పెట్టాల్సిందే**

**-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తక్షణమే అధికారికంగా దేశవ్యాప్తంగా కులగనన నిర్వహిస్తే మోడీ, రాహుల్ గాంధీల కులమేందో అధికారికంగా తెలుస్తుందని, నిజంగా బిజెపి పార్టీకి రాహుల్ గాంధీ కులం ఏమీటో తెలుసుకోవాలనుకుంటే ఈ పని చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం గారి 103వ జయంతి వేడుకలు తెలంగాణ గౌడ సంఘం అధ్యక్షులు కురెళ్ళ వేములయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎల్బినగర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై దర్మ బిక్షం చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ నిజాం రాజులకు, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన భూమి, భుక్తి విముక్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మరువలేనిదని, రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా, శాసనసభ్యులు సుదీర్ఘకాలంగా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప యోధుడు ధర్మబిక్షం అన్ని ఆయన అన్నారు. రాష్ట్రంలో కులగనన ఉద్యమం, స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, తదితర డిమాండ్ల సాధన కోసం తాము నిర్విరామంగా పోరాటం చేస్తున్నామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా దక్కాలంటే గల్లీలో ఉన్న కాంగ్రెస్, ఢిల్లీలో ఉన్న బిజెపి పార్టీలు చిత్తశుద్ధితో



దర్మ బిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జాజుల శ్రీనివాస్ గౌడ్

వ్యవహరిస్తేనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు అలాగే రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల పెంపు కోసం చట్టం చేయాలని, అదేవిధంగా ఈ చట్టం అమలు కోసం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదింపజేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలన్నారు. లేని పక్షంలో తెలంగాణలో బీసీలంతా ఏకమై అగ్గి మండిస్తారని జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్ దుర్గయ్య, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల రామ్ కురుమ, బీసీ ఐక్యవేదిక అధ్యక్షుడు రఘురాం నేత, సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు పిడికిలి రాజు, నాయకులు ఆయిల వెంకన్న, నీళ్ల లింగస్వామి గౌడ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి, జాజుల లింగం, ఈడిగ శ్రీనివాస్, పానుగంటి విజయ్, బొంగు వెంకటేష్ గౌడ్, పాండు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో అరుదైన వ్యాధులపై వర్క్‌షాప్



**పంజగుట్ట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**

ఖేర్ ఫర్ రేర్: టుగెదర్ వుయ్ విన్‌ఖి అనే పేరుతో అరుదైన వ్యాధులపై సెన్సిటైజేషన్ వర్క్‌షాప్‌ను నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఎ ఫింగర్‌ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ సహకారంతో శనివారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌ను నిమ్స్‌లోని ఆడిటోరియంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ రేర్ డీసీజెస్, భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క నేషనల్ పాలసీ ఫర్ రేర్ డీసీజెస్ చొరవ ఆధ్వర్యంలో నిర్వహించింది. అరుదైన వ్యాధుల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లుగా నియమించబడిన భారతదేశంలోని 12 కేంద్రాలలో నిమ్స్ ఒకటి. వర్క్‌షాప్ యొక్క ప్రాథమిక లక్ష్యం అరుదైన వ్యాధులకు రోగనిర్ధారణ పద్ధతులు, చికిత్స ఎంపికలు, నివారణ వ్యూహాల గురించి అవగాహన కల్పించడం, సమాచా రాన్ని వ్యాప్తి చేయడం. ఈ వర్క్‌షాప్‌లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాలల నుండి పీడియాట్రిక్స్ , ప్రసూతిగైనకాలజీ విభాగాల నుండి నామినేట్ చేయబడిన అధ్యాపకులు పాల్గొన్నారు. నిమ్స్ డైరెక్టర్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ బీరప్ప ముఖ్య అతిథిగా, డీన్ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ లిజా రాజశేఖర్ ప్రారంభ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరయ్యారు. అరుదైన వ్యాధులతో బాధపడుతున్నరో గులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించ డానికి మరియు సమాజంలోని అన్ని వర్గాల రోగులకు అందుబాటులో సరసమైన ధరలకు అందించడానికి నిమ్స్ నిబద్ధతను డైరెక్టర్ నొక్కి చెప్పారు. నిమ్స్‌లోని మెడికల్ జెనెటిక్స్ విభాగం ప్రొఫెసర్ అరుదైన వ్యాధులకమిటీ సభ్య కార్యదర్శి డాక్టర్ ప్రజ్ఞా రంగనాథ్, చొరవ కింద చేపడుతున్న కార్యక లాపాల అవలోకనాన్ని , ఈ పథకం కింద రోగి లబ్ధిదారుల సారాంశాన్ని అందించారు. నిమ్స్ లోని మెడికల్ జెనెటిక్స్ విభాగం ప్రొఫెసర్ , ఇన్‌ఛార్జ్ హెడ్ డాక్టర్ షగున్ అగర్వాల్ ఈ విభాగం సాధించిన విజయాలను వివరించారు.

## నీటి సరఫరాలో అంతరాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త**

హైదరాబాద్ మహానగరానికి తాగునీరు సరఫరా చేసే గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్-1లోని కొండపాక పంపింగ్ స్టేషన్ వద్దనున్న 3000 ఎంఎం డయా ఎంఎస్ పంపింగ్ మెయిన్‌కు, 900 ఎంఎం డయా వాల్వులు (బిఎఫ్ అండ్ ఎన్ఆర్‌వి) అమర్చనున్నారు. ఈ పనులు 17వ తేది సోమవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు 18వ తేది మంగళవారం ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో ఈ 24 గంటలు పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. అంతరాయం కలిగే ప్రాంతాలు 1. ఓ అండ్ ఎం డివిజన్ 6 – ఎస్.ఆర్.నగర్, సనత్ నగర్, బోరబండ, ఎస్పీఆర్ హిల్స్, ఎర్రగడ్డ, బంజారా హిల్స్, వెంగళ్ రావు నగర్, ఎల్లారెడ్డిగూడ, సోమాజిగూడ, ఫతేనగర్. 2. ఓ అండ్ ఎం డివిజన్-9 – కూకట్ పల్లి, భాగ్యనగర్, వివేకానంద నగర్, ఎల్లమ్మబండ, మూసాపేట్, భరత్ నగర్, మోతీ నగర్, గాయత్రినగర్, బాబా నగర్, కేపీహెచ్ బీ, బాలాజీ నగర్, హస్మత్ పేట్. 3. ఓ అండ్ ఎం డివిజన్-12 – చింతల్, సుచిత్ర, జీడిమెట్ల, షాపూర్ నగర్, గాజుల రామారం, సూరారం, ఆదర్శ్ నగర్, భగత్ సింగ్ నగర్, జగద్గిరిగుట్ట, ఉషోదయ. 4. ఓ అండ్ ఎం డివిజన్ 13 – అల్వాల్, ఫాదర్ బాలయ్య నగర్, వెంకటాపురం, మచ్చబొల్లారం. డిఫెన్స్ కాలనీ, వాజ్ పేయ్ నగర్, యాప్రాల్, చాణిక్యపురి, గౌతమ్ నగర్, సాయినాథపురం. 5. ఓ అండ్ ఎం డివిజన్ 14 – చెర్లపల్లి, సాయిబాబా నగర్, రాధికా. 6. ఓ అండ్ ఎం డివిజన్ -15 – కొండాపూర్, డోయెన్స్, మాదాపూర్ (కొన్ని ప్రాంతాలు). 7. ఓ అండ్ ఎం డివిజన్17 : హఫీజ్ పేట్, మియాపూర్. 8. ఓ అండ్ ఎం డివిజన్ -21 – కొంపల్లి, గుండ్ల పోచంపల్లి, తూంకుంట, జవహర్ నగర్, దమ్మాయిగూడ, నాగారం. 9. ఓ అండ్ ఎం డివిజన్-22 – నిజాంపేట్, బాచుపల్లి, ప్రగతి నగర్, గండి మైసమ్మ, తెల్లాపూర్, బొల్లారం. 10. ట్రాన్స్ మిషన్ డివిజన్-4 – ఎంఈఎస్, త్రిశూల్ లైన్స్, గన్ రాక్, హాకీంపేట్ ఎయిర్ ఫోర్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, బిబినగర్ ఎయిమ్స్. 11. ఆర్ డబ్ల్యూఎస్ ఆఫ్ టేక్స్ ప్రాంతాలు : ప్రజ్ఞాపూర్ (గజ్వేల్), ఆలేర్ (భువనగిరి), ఘన్ పూర్ (మేడ్చల్/ శామీర్ పేట్). ఈ నేపథ్యంలో అంతరాయం ఏర్పడే ప్రాంతాల ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

## ధర్మబిక్షం అడుగు జాడల్లో నడుచుకోవాలి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గీత పనివారల సంఘం నాయకులు

**చేవెళ్ళ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోదుడు ప్రజల మనిషి ధర్మబిక్షం అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్‌గౌడ్ సూచించారు. ధర్మబిక్షం జయంతిని పురస్కరించుకుని శనివారం చేవెళ్ల మండల కేంద్రంలో అయన చిత్రపటానికి పూల వెసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీత పనివారల సంఘం రాష్ట్ర నాయకుడు సుధాకర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజల కోసం తన జీవితాన్ని ధారపోసిన నాయకుడు ధర్మబిక్షంఅన్నారు. ఆయన అశయసాధనకు ప్రతిఒక్కరు పాటుపడా లన్నారు. ఈకార్యక్రమంలో గీత పనివారల సంఘం నాయకులు సుభాన్‌గౌడ్, క్రిష్ణాగౌడ్, కిరణ్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్, సిపిఐ పాయకులు సత్తిరెడ్డి, మంజూల, ఏఐటియుసి మండల అద్యక్షుడు శివసాయి, పాల్గోన్నారు.

## కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక
### అధ్యక్షులుగా గుర్రంరాజేందర్‌రెడ్డి



మొండి గౌరెల్లి లో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ సభ్యులు

**యాచారం, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షులుగా గుర్రం .రాజేందర్రెడ్డి. ఉపాధ్య క్షులుగా మేకల రాములు, కుంటి ఐలేష్, ప్రధాన కార్యదర్శిలుగా, ఎట్టి చిన్న నరసింహ, గడ్డం రాజశేఖర్, కోశాధికారి ప్రచార కార్యదర్శిగా ఎట్టిలక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులుగా మొగిలి మైపాల్ రెడ్డి, కాకులారం వెంకటయ్య, మండల భానుచందర్, మండల నర్సింగ్, గుర్రం మల్లారెడ్డి , గుర్రం అశోక్ రెడ్డి, కాసుల మల్లారెడ్డి, బి గిరి, తాండ్ర యాదయ్య. గుడాల రాములు, యార జగన్. బండారు మల్లేష్, అధికార ప్రతినిదులుగా గుర్రం చంద్రశేఖర్ రెడ్డి. మర్పల్లి బాలరాజ్. గుర్రం. రాగుమారెడ్డి. తాండ్ర. లక్ష్మయ్య. ఎట్టి. జంగయ్య. యాస ముత్యాల రెడ్డి. బడే .కుమార్. ఎట్టి .డీలర్ యాదయ్య. బోరిగా కొనీటి. యాదయ్య. గుడు గుంట్ల. నరసింహ. తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నరసింహ సీనియర్. మర్పల్లి మల్లేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్పెక్‌సర్వే కుటుంబ వివరాలు నమోదు షురూ

**కొత్తూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** నివసిస్తు స్పెక్ సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకోని వారు ఫిబ్రవరి 16వ తేది నుండి 28వరకు జరిగే సామాజిక, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో వారి వివరాలు నమోదు చేయించుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎంపీడీవో ఆరుందతి అన్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కొత్తూర్ పురపాలక సంఘం ప్రజలు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు ముఖ్యగమనిక కొత్తూర్ పట్టణంతో పాటు మండలంలోని గ్రామాల్లో నివసిస్తు స్పెక్ సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకోని వారు ఫిబ్రవరి 16వ తేది నుండి 28వరకు జరిగే సామాజిక, ఆర్థిక, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వేలో వారి వివరాలు నమోదు చేయించుకోవలెను. ఇంకా ఎవరైనా కుటుంబ వివరాలు నమోదు చేయించుకోని వారు ఉన్నట్లయితే దరఖాస్తు చేసుకునే వారికి 3 పద్దతులు ఉన్నాయి. 1) టోల్ ఫ్రీ నెం.040 21111111 ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, 2)హెచ్‌టిటిపి// స్పెక్స్ సర్వే.సిజిజి.గౌట్.ఇన్ వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఫార్మ్ డౌన్‌లోడ్ చేసుకుని ప్రజాపాలన సేవా కేంద్రం నందు సమర్పించవచ్చు. 3)నేరుగా మున్సిపల్ కార్యాలయంలో గ్రామాల్లో ఉండేవారు ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తు ఫార్మ్ సమర్పించవచ్చు. కావున మిగిలిపోయిన వారు వెంటనే వివరాలు నమోదు చేయించుకోగలరని కొత్తూర్ మున్సిపల్ కమిషనర్ బాలాజీ, ఎపిడిఓ అరుంధతి తెలిపారు.

## సంత్ సేవాలాల్ జీవితం స్ఫూర్తి దాయకం

**షాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని పోతుగల్ తాండ, రాంసింగ్ తాండాలో గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ జయంతిని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, సర్దార్నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్ రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కావలి చం ద్రశేఖర్లతో కలిసి ఘనంగా జరువుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ గిరిజనుల ఆరాధ్య గురువు సంత్ సేవాలాల్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గురుజీ లంవాడ సమాజం కోసం భారత దేశం మొత్తం తిరిగి అందరిని క్రమబద్ధం చేసిన ఆరాధ్యనీయుడన్నారు. సంత్ సేవాలాల్ గురుం గిరిజనుల సమాజానికి ఎనలేని సేవ చేయడం వల్ల ఆయన గొప్ప వ్యక్తి అయ్యాడన్నారు. అతన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్ మాజీ సర్పంచులు జనార్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రవిందర్ నాయక్, నాయకులు నీసరి వెంకటరెడ్డి, రాహుల్ గుప్తా, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, కిషోర్ నాయక్ పాల్గొన్నారు.

## బిసి యువజన సంఘం అధ్యక్షుడిగా బంగారు నవీన్



నియామక పత్రం అందుకుంటున్న బంగారు నవీన్ పిడిఎంఎల్

**పెద్దేముల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా బంగారు నవీన్ ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారంబీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, రాష్ట్ర నాయకులు సయ్యద్ శుకుర్, మండల అధ్యక్షుడు శ్రావన్‌కుమార్ చేతుల మీదుగానియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ యువత బీసీ ఉద్యమానికి నాయకత్వం వహించాలని అన్నారు. ఆర్, క్రిష్ణయ్య నేతృత్వంలో బిసి ఉద్యమం బలంగా ఉందని గుర్తుచేశారు. విద్యార్థి దశ నుంచే వివిధ ఉద్యమాలలో పనిచేసి విద్యార్థి నేతగా ఉన్నబంగారు నవీన్‌ను పెద్దేముల్ మండల బీసీ యువజన సంఘం అధ్యక్షుడిగా నియమించడం జరిగిందని అన్నారు. రానున్న రోజులలో ప్రతి గ్రామానికిఉద్యమాన్ని తీసుకెళ్ళి జాతీయఅధ్యక్షుడు ఆర్, క్రిష్ణయ్య అడుగు జాడలో నడిచి రాజ్యాదికారాన్ని సాధించాలని పిలుపునిచ్చారు. నూతన అధ్యక్షుడునవీన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో యూత్ కమీటిలువేసిబిసి యువజన సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. తనపై నమ్మకంతో మండల యువజన సంఘం అధ్యక్షులుగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌మహేందర్, నాయకులు యాలటిశ్రీనివాస్, అరుణ్‌రాజ్, స్వేరోస్, శివకుమార్, కేశవులు, బలరాం, వెంకట్, మొగులప్ప, నర్సిములు, రమేష్, సాయిలు, అనిల్, లక్ష్మప్ప పాల్గొన్నారు.

# చలో హైద్రాబాద్‌ను విజయవంతం చేయండి

### రైతు కూలి సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అశోక్



కరపత్రంను విడుదల చేస్తున్న రైతు కూలి సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు అశోక్

**చేవెళ్ళ, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** 6 గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20న చలో హైద్రాబాద్ కార్యక్రమంను విజయవంతం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం చేవెళ్ల డివిజన్ అద్యక్షుడు అశోక్ అన్నారు. హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమంను విజయవంతం చేయా లని కోరుతూ శనివారం చేవెళ్ల మండల న్యాలట గ్రామంలో కరపత్రంను విడుదల చేశారు. ఈసందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు ఆశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికాంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్న ఇచ్చిన ఏ ఒక్క హామీలను కూడ అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని, ఇందిరమ్మ ఇండ్లు, లక్ష ఉద్యోగాలు, 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా పెంపు అసరా పెన్షన్‌ల పెంపు, పోడు భూములకు పట్టాలు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, యువ వికాసం, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు తదితర అనేక హామిలను ఇచ్చి వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజాసమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో అఖిలభారతరైతుకూలిసంఘంనాయకులు అర్. బాల్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్, ఎన్. సురేష్, న్యాలటగణేష్, ఎన్. సిద్దార్ధ, ఆర్. శ్రీనివాస్ రెడ్డి, ఎన్. శంకరయ్య, డి. జనార్ధన్, డి. చంద్రయ్య, ఇ. శ్రీనివాస్, డి. జంగయ్య ,ఎం. రాఘవేందర్, ఎన్. రామయ్య, ఆర్. రఘుపతిరెడ్డి, ఎన్‌సి. రామయ్య, శేఖర్, పెద్దబానోళ్ళ దశరథ, ఎం. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



**తలకొండపల్లి ఫిబ్రవరి15 :ప్రభాతవార్త:** తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామంలో శనివారం నాడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన నిర్వహించారు. సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లింగరావుపల్లి గ్రామంలో 30లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు, మురుగు డ్రైనేజ్ పనులు, రామకృష్ణాపురం గ్రామంలో 15 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, అండర్ డ్రైనేజ్ పనుల కు ప్రారంభోత్సవాలు శంకుస్థాపన చేశారు. తలకొండపల్లి గేటు నుంచి లింగ రావు పల్లి వరకు వెళ్లే రోడ్డును బీటీ రోడ్డుగా మార్చేందుకు 2.5 కిలోమీటర్ల రోడ్డుకు 2.10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, పడకల్ గేట్ నుంచి లింగరావుపల్లి వరకు వెళ్లే రోడ్డుకు మూడు కిలోమీటర్ల రోడ్డుకు 2.40 కోట్ల రూపాయలు బీటీ రోడ్డు నిర్మాణానికి మంజూరైననిధులను శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో రామకృష్ణాపురం లింగరావుపల్లి గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ అధినేత కాసు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకురి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి జోగు రమేష్, భాస్కర్ రెడ్డి, బాల్రెడ్డి, జగ్గారెడ్డి వెంకట్ నారాయణరెడ్డి ఎస్ వెంకటరెడ్డి ఎస్ కృష్ణారెడ్డి రాఘవరెడ్డి శేఖర్ రెడ్డి వెంకట్ రెడ్డి సురేందర్ రెడ్డి బలరా చెన్నయ్య తదితరులు ఉన్నారు.

# ట్రాన్సుపోర్ట్ కార్మికుల యూనియన్ నిరసన



ట్రాన్పోర్ట్ సమస్యల పరిష్కారం పై నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు.

**యాచారం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు బ్రహ్మయ్య అన్నారు. శనివారం యాచారం మండల మాల్ కేంద్రంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అధ్వర్యంలో ట్రాన్స్పోర్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసనవ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం పాటు గడుస్తున్న ఫ్రీ బస్సు వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్ల కు ఎలాంటి ప్రకటన చేయలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌బంద్ ను విరమించుకోవాలని కోరారని, పలుమార్లు రాష్ట్ర నాయకులు పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చిన చర్చలకు పిలవకుండా కాలయాపన చేస్తుందని ఆవేదనవ్యక్తం చేశారు. లేనిపక్షంలో గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని ఇప్పటికైనా రాష్ట్ర నాయకులతో చర్చలు జరిపి ఎన్నికల హామీని ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అమలు ప్రకటన చేయాలని కోరారు, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు తగ్గించి జిఎస్టి లోకి తీసుకోవాలని, రాష్ట్రవ్యాప్తంగా 60మంది ఆటోడ్రైవర్లుగుండెపోటు, ఆత్మహత్య చేసుకున్నా ప్రతి కుటుంబానికి ఐదు లక్షల రూపాయలు కుటుంబానికి చెల్లించాలని డిమాండ్ చేశారు, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 మోటార్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయాలని లేనిపక్షంలో కార్మికులకు చైతన్యపరిచి ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల్ మినీ ట్రాన్స్పోర్ట్ యూనియన్ సభ్యులు అధ్యక్షులు దాసరి సతీష్, ఏర్పుల మహేష్, కూన శ్రీరాములు, సంకబుడ్డి రమేష్, ముద్దం జంగయ్య, పెద్దల జంగయ్య, కానమోని శ్రీనివాస్, గోపాల్, బండెల కృష్ణ రెడ్డేమోని రమేష్ బంగారి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మాన్ని పునరుద్ధరించింది శ్రీ లక్ష్మీ నరసింహ్మాస్వామి
### షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 14 :** దుష్ట శిక్షణ కోసం శ్రీ మహావిష్ణువును ఎన్నో అవతారాలలో యుగయుగాన అవతరించారని అలాంటి అవతారాలలో 21 ముఖ్య అవతారాలను ఏకవింశతి అవతారములు అంటారని, అందులో అతిముఖ్యమైనవిపదిఅవతారాలను దశావతారాలు అంటారని, ఈ దశావతారాలలో నాలుగవఅవతారంనారసింహ్మా అవతారమని మహాలక్ష్మీని సంబోధించే శ్రీ పదాన్నిచేర్చి శ్రీనారసింహుడని అవతారమూర్తిని స్మరిస్తారని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. జిల్లేడ్ చౌదరిగూడ మండలం ముష్టిపల్లి గ్రామంలో లక్ష్మీ నరసింహ్మా స్వామి కళ్యాణోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు హఫీజ్, నాయకులు సత్య ప్రమోద్, బాబురావు, వెంకటేష్, వెంకట్ రెడ్డి, క్యాత్రమోని నర్సింలు, శ్రీశైలం, శివరాజ్ యాదవ్, హన్య నాయక్, చంద్రశేఖర్, అంకం శేఖర్, మల్లేష్, రమేష్, గోవింద్, జంగయ్య, ధీమ గణేష్, నర్సింలు, లింగం గౌడ్, వెంకన్న, జహంగీర్ పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

**తలకొండపల్లి ఫిబ్రవరి15; ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జల్ గ్రామంలోగల విజేత హైస్కూల్లో శనివారం నాడు స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా నిర్వర్తించి పాఠాలు నేర్పారు. పాఠశాలలోని విద్యార్థులకు విద్యార్థులు బోధించడం పట్ల పలువురు తోటి విద్యార్థులు పెద్దతో పాఠాలను విని సంబోధించారు. జిల్లా కలెక్టర్గా షమీం సుల్తాన్, డీఈవోగా ఎన్ అక్షర, ఎంఈఓ గా పి పూజ, కరస్పాండెంట్ గా ఎస్ నవ్య, ప్రిన్సిపాల్ గా మున్నవర్ సుల్తానాలు నిర్వర్తించారు. వీరితోపాటు మరో మంది 50 మంది విద్యార్థులుఉపాధ్యాయులుగానిర్వర్తించారు. అనంతరంఉత్తమఉపాధ్యాయులుగా నిర్వర్తించిన వారికి బహుమతులు అభినందనలు తెలియజేశారు. విజేత పాఠశాల కరస్పాండెంట్ తిరుమలేష్, ప్రిన్సిపాల్ స్వప్నతో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



సేవాలాల్ జయంతిలో పాల్గొన్న రోటిబండ తండా గిరిజన మహిళలు

**దుద్యాల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** మండలంలోని రోటోబండా తాండ లో శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంత్ సేవాలాల్‌చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బంజారా జాతిని మేల్కొల్పిన మహనీయుడనీ సంత్ సేవాలాల్ కీర్తినికొనియాడారు. ప్రజాసంఘాలనాయకులకు ఉద్యమ కారులకుశాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజు, చాంద్ పాషా, సిపిఎం నాయకులు వెంకటయ్య, బుస్స చంద్రయ్య, ఎల్ హెచ్ పియస్ నాయకులు గోవింద్ నాయక్, సూర్యనాయక్, సిపిఎం జిల్లా అధ్యక్షుడు ఘట్యా నాయక్ అంబేద్కర్ సంఘాల నాయకులు రమేష్ బాబు, దస్తప్ప, రాజు నాయక్, గోపాల్, రాము నాయక్, పాండునాయక్, సేవ్యా నాయక్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఘనంగా సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి



కోటపల్లి లో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు



సేవలాల్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం



జయంతి వేడుకల్లోపాల్గొన్న ఎమ్మెల్యే శంకర్ తదితరులు



సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**కోట్‌పల్లి, ఫిబ్రవరి, 15, ప్రభాతవార్త;** కోట్‌పల్లిమండల కేంద్రంలోని సద్గురు సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు శనివారం నాడు ఘనంగా నిర్వహించి అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగాకాంగ్రెస్‌పార్టీమండల అధ్యక్షులు నర్సింగ్ నాయక్ మాట్లాడుతూ. గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్ అని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, కోట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌నాయక్, నాయకులునక్కల బందయ్య, రాములునాయక్, మహేష్‌రెడ్డి, మాధవ్ ,శ్రీనివాస్‌గౌడ్, హన్మంతునాయక్, వైద్యనాథ్, నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, భీమ్‌సింగ్‌నాయక్, రాంరెడ్డి, శివనందం, పాల్గొన్నారు.

**తలకొండపల్లిలో..**

**తలకొండపల్లి ఫిబ్రవరి 15 : ప్రభాతవార్త:** తల కొండపల్లి మండల కేంద్రంలో శనివారం నాడు సంతు సేవాలాల్ 284 జయంతిని ఘనంగా నిర్వహించారు. తలకొండపల్లి మండల కేంద్రంలోని దొంగరోడు చౌరస్తాలో సర్పంచుల సంఘం మాజీ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో సంతు సేవాలాల్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పలవెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరై సేవలాల్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం ర్యాలీలో దొంగ రోడ్డు నుంచి స్థానిక అంబేద్కర్ విగ్రహం నుంచి వివేకానంద విగ్రహం వరకు డప్పు మేళాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం మండల మాజీ అధ్యక్షులు గోపాల్ నాయక్, మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, నరసింహ, మాజీ ఎంపీపీ లు తిరుమని నిర్మల శ్రీశైలం గౌడ్, లక్ష్మి దేవి రఘురాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరు ప్రభాకర్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు లక్ష్మన్న నాయక్, దేవుల నాయక్, ఈశ్వర్ నాయక్, నాయకులు రమేష్ నాయక్ చక్రి నాయక్ బిమ్లా నాయక్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్‌లో..**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి14:** సమాజంలో నీతి, నిజాయితీ, నమ్మకానికి మారుపేరు గిరిజన ప్రజలని, వారితో తాను స్వయంగా స్నేహం చేసి చూస్తున్నానని, వారు మాటిస్తే తప్పరని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను పట్టణంలోని సేవాలాల్ గిరిజన ఆలయంలో అధికారికంగా ఘనంగా నిర్వహించారు. షాద్‌నగర్ డివిజన్ అధికారి ఎన్. ఆర్. సరిత ఆధ్వర్యంలో ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్లు, మాజీ ఎమ్మెల్యే సి. ప్రతాప్ రెడ్డి, గిరిజన నాయకులు మిట్టు నాయక్, రమావత్ రాజు నాయక్, చైర్మన్ డి. రాజు నాయక్, మంగులాల్ నాయక్, రఘు నాయక్, శ్రీను నాయక్, నెహ్రూ నాయక్, తదితర గిరిజన ఉద్యోగులు, కాంగ్రెస్ నాయకులు, సీపీఎం, తదితర పార్టీల గిరిజన నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు. గిరిజనుల సంస్కృతిని పాఠ్యాంశాలలో చేర్పించాలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిగిరిజనులసంస్కృతి సాంప్రదాయాలను ప్రభుత్వ పాఠ్యాంశాలలో చేర్చాలని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆనాడు కొండలు, కోనలు, అడవుల్లో ఉన్నవారే నేడు సమాజంలో అత్యంత గౌరవ మర్యాదలను అందుకుంటున్నారని అన్నారు.

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్**

**షాద్‌నగర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి14 :** బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం చౌడమ్మగుట్ట తండాలో నిర్వహించిన సేవాలాల్ జయంతి వేడుకలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరుడిగా, సంఘ సంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గం అన్ని వర్గాలకు ఆదర్శం కావాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ హయాంలో గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని, గిరిజనులసంక్షేమానికి అహర్నిషలు కృషిచేసిన ఘనత, సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, తండాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు వేయించిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందన్నారు. అదేవిధంగా గుండ్యా నాయక్ తండా, కొండయ్య తండాల్లో నిర్వహించినజయంతినివేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు వీరేశం గుప్త, వెంకట్ రెడ్డి, శివరాజ్ యాదవ్, హన్యా నాయక్, మల్లయ్య యాదవ్, వగ్గుల రవీందరన, శివరాజ్ యాదవ్, చంద్రశేఖర్ ఖలీల్, రాజు నాయక్, గోపాల్ నాయక్, అంచరాజు, కృష్ణ నాయక్, వెంకట్ నాయక్, గుండు అశోక్, గుడ్డు యాదవ్, నవీన్, హనుమంతు, శ్రీకాంత్, రాజశేఖర్, రమేష్ నాయక్, రవి నాయక్, తండా వాసులు పాల్గొన్నారు.

**నందిగామలోగామలో..**

**ఎనందిగామ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:** ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎదురు చూడకుండ వెనకబడిన గిరిజన తండాల వాసులకు మనోధైర్యం ఇస్తూ తండాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్న నందిగామ మండల సదరు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సదర్ శీను సేవలను పలువురు అభినందిస్తున్నారు. నందిగామ మండలంలోని పెద్దగుట్ట తండాలో సేవాలాల్ ఆలయానికి తన వంతు సహాయంగా బోరు త్రవ్విస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో అగ్గి మహేష్ గౌడ్, గంగిశెట్టి ప్రవీణ్ హనీయా నాయక్ ,పీరియా నాయక్ ,గోపాల్ నాయక్, శ్రీను నాయక్, నరసింహ నాయక్ పాల్గొన్నారు.

**నందిగామ వార్త అప్డేట్ :** బంజరాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్, గిరిజన జాతికి చేసిన సేవలు అమోఘమని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి కొనియాడారు. బంజారా జాతి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణలో సేవాలాల్ చూపిన తెగువ, తెగింపు, ధైర్యం, సాహసం నేటితరం యువతరానికి ఆదర్శమన్నారు. మహనీయుడు సేవలాల్ మహారాజ్ చూపిన మార్గంలో గిరిజనులు నడుచుకోవాలని సూచించారు. ఈ వేడుకల్లో గిరిజన నాయకులు జటావత్ రాందాస్ నాయక్, మాజీ వార్డు సభ్యుడు జటావత్ శ్రీను నాయక్ ,జటావత్ లక్ష్మణ్ నాయక్, జటావత్ శ్రీను నాయక్, పలువురు గిరిజన నేతలు ఉన్నారు.

**సిడి తండాలో..** సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో కిషన్ నాయక్, తులసి రామ్, లిం, బియా, రూప్ సింగ్, గబురు చౌహాన్, శ్రీను నాయక్, హేమంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. బండ గుట్ట తండాలో సేవాలాల్ జయంతి పురస్కరించుకొని గిరిజన నాయకులు ర్యాలీ నిర్వహించారు. వేడుకల్లో మాజీ ఎంపిటిసి కొమ్ము కృష్ణ, శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, సిద్ధు, లింగం, నరేష్, జయరాం, మోహన్, బద్రు సోమ్లా, సేవ్య వినోద్, బాలు, సూర్య, పీరియా, లు పాల్గొన్నారు.

**కొత్తూర్‌లో..**

**కొత్తూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** గిరిజనుల అభివృద్ధికి, వారి హక్కుల సాధన కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానుభావుడుసంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిలర్ సోమ్లానాయక్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంటనవీన్‌కుమార్‌రెడ్డి హాజరై కొత్తూర్ మున్సిపాలిటీలో మాందోనిబాయి మైసమ్మ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కుల, మతాలను ప్రోత్స హించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమజంలో మన మంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన గొప్ప యోగి అని అన్నారు. కొత్తూర్ మండలంలోని మల్లాపూర్ గుడితాండలో ఏర్పాటు చేసిన సంత సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధుసూదన్‌రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ....లంబాడీల్లో జ్ఞాన జ్యోతి వెలిగించి గిరిజనులకు విద్య, వైద్యం కోసం కృషి చేశారన్నారు. సంచార జీవితం గడుపుతున్న గిరిజనుల బతుకుల్లో వెలుగులు నింపడంకోసం ఎంతోకృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్, అనితశ్రీనివాస్‌గౌడ్, హేమ దేవే ందర్, మాజీ సర్పంచులు రాందాస్‌నాయక్, రవినాయక్, మాజీ ఉపసర్పంచ్ దశరథ్ నాయక్, దయానంద్‌గుప్తా, గుడి చైర్మెన్ దశరథ్‌ముదిరాజ్, గోపాల్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, మాదారం కృష్ణగౌడ్, యువ నాయకుడు శివచారి, మాజీ వార్డు సభ్యుడు గోవింద్‌నాయక్, సురేందర్, అంజినాయక్, వీరమోని శ్రీనుముదిరాజ్, లక్ష్మయ్య, తుప్పర రవి, రాఘ వేందర్, సాగర్, గుడి పూజారి పాండు, జయేందర్‌రెడ్డి, దయానందరెడ్డి, చిర్ర సుధాకర్, తండావాసులు ఉన్నారు.

## హనుమాన్ దేవాలయంలో విగ్రహాల ప్రతిష్ఠ



సోమన్‌గుర్తిలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన హనుమాన్ దేవాలయం

**పూడూరు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
పూడూరు మండలంపరిధిలోని సోమన్‌గుర్తిగ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీఆంజనేయ(హనుమాన్) దేవాలయంలో విగ్రహప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమాలు ఈనెల 17వ తేదీనుండి 19వతేదీవరకు కొనసాగుతాయని ఆలయ కమిటీసభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జ్యోషి వెంకటాచారిపంతులు ఆధ్వర్యంలో నిర్మించిన ఈ ఆలయంలో శ్రీఆంజనేయ స్వామి విగ్రహం, గణపతి, శివలింగము, నవగ్రహ, ధ్వజస్తంభం, నాభిశిల (బొడ్రాయి) ప్రతిష్ఠకార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈనెల 17వతేది సోమవారం గణపతిపూజ, పుణ్యాహవచనము, పంచగవ్యప్రాశన, అఖండ దీపారాధన, ఋత్విక్వరుణ, యాగశాలప్రవేశము, నవగ్రహ యోగిని వాస్తు, క్షేత్రపాల, సర్వతోభద్ర మండలకార్యక్రమాలు, 18వతేది మంగళవారం ఆవహిత దేవతా హవనములు, ధ్యాన, పుష్పశయన, అధివాసములు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 19వతేది బుధవారం ఉదయం 8గంటల 21నిమిషాలకు స్వాతినక్షత్రమునందు యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు, ఇట్టి కార్యక్రమాలకు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తిచేశారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి



ప్రత్యేక పూజాకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
గిరిజనుల ఆరాధ్యదైవం సద్గురు సంత్‌సేవాలాల్‌మహరాజ్ 286వ జయంతి వేడుకలలోభాగంగా మండలపరిధిలోని బొట్లవాణితాండలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ప్రత్యేకపూజలో పాల్గొన్నారు. మండలవ్యాప్తంగా ఆధ్యాత్మికవేత్త,సంఘసేవకులు సేవాలాల్ మహరాజ్ జయంతివేడుకలను గిరిజనులు ప్రతి గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకపూజల అనంతరం వివిధగ్రామాల నుండి వాహనాలపై బంజారాల ఆటపాటలతో నృత్యాలు చేసుకుంటూ ర్యాలీగా కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బంజార భవనానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో మండలనాయకులు నెహ్రూనాయక్, సోమనాథ్, విష్ణువర్ధన్‌రెడ్డి, రవిగౌడ్, నారాయణరెడ్డి, నరేష్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, మధుయాదవ్, లక్ష్మణ్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయస్వామి పల్లకి సేవ



స్వామివారి పల్లకిసేవలో పాల్గొన్న భక్తులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
షాద్‌నగర్ మున్సిపాలిటీపరిధిలోని సోలీపూర్ చౌడమ్మగుట్ట శ్రీఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజనబృందం ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకిసేవ వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు సునీల్‌పంతులు ఆధ్వర్యంలో అర్చకులు కృష్ణ, ప్రమోద్‌లు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. భజనబృందం సభ్యుడు రఘుగౌడ్ జన్మదినం సందర్భంగా ఆలయ ఆవరణలో శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం దేవాలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు పులిమామిడి శ్రీశైలంగౌడ్, మాజీ సర్పంచ్ శ్రీశైలంగౌడ్, జి.వసంతరావు, రఘునందన్‌రెడ్డి, కిషన్‌నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, కృష్ణచారి, శంకరయ్య, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్‌గౌడ్, పద్మ వెంకటేష్, గోరియానాయక్, కొత్త సత్తయ్యగౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, రవీందర్, మాజీ వార్డుసభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజనబృందం, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## మండల విద్యాధికారిగా దూస రాములు

**బషీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
బషీరాబాద్ మండల విద్యాధికారిగా దూస రాములు శనివారం బాధ్యతలు స్వీకరించినట్లు పిఆర్‌టియుటిఎస్ మండలాధ్యక్షులు నర్సింహరెడ్డి తెలిపారు. నూతనంగా నియమితులైన విద్యాధికారికి పిఆర్‌టియుటిఎస్ శాఖ తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నర్సింహరెడ్డి మాట్లాడుతూ దూస రాములు ఆర్‌జెడి ఉత్తర్వులమేరకు బషీరాబాద్ మండల విద్యాధికారిగా శనివారం బాధ్యతలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**షాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** షాబాద్ మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌పరిధిలోని గ్రామాల్లో ఆదివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంటవరకు విద్యుత్‌సరఫరా ఉండదని ఏఈ కోటేశ్వర్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ మరమతులకారణంగా షాబాద్,నరేడ్లగూడ, కుమ్మరిగూడ,నాగరకుంట,మాచన్పల్లి,పోలారం,గోపిగడ్డ,సంకేపల్లిగూడ, మల్లారెడ్డిగూడ,కేశవగూడ,ముద్దెంగూడ,చర్లగూడ,ఆస్పల్లిగూడ, ఎల్లోంచగూడ,మరియాపూర్,శేరిగూడ గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలన్నారు.

## యాలాల ఎంఈవోగా రమేష్

**యాలాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:** యాలాల మండల విద్యాధికారిగా రమేష్ నియమితులైనారు. జుంటుపల్లి గెజిటెట్ హెడ్‌మాస్టర్‌గా పనిచేస్తున్న ఆయనకు పదోన్నతిలభించింది. శనివారం పిఆర్‌టియు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. బషీరాబాద్ ఎంఈవోగా డి.రాములు నియమితులైనారు. ఉపాధ్యాయసంఘంనేతలు వెంకట్‌రాంరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, యు.వెంకట్‌రెడ్డి, కృష్ణరెడ్డి, రాములు, విజయ్‌కుమార్, మహేష్, కృష్ణయ్య, రామ్‌నర్సింహరెడ్డి, యాదయ్య, ప్రభాకర్‌రెడ్డి, పరమేష్‌లు ఉన్నారు.



ఎంఈవోను సన్మానిస్తున్న పిఆర్‌టియు సంఘం ఉపాధ్యాయులు

# ప్రజాసేవ దేవుడు ఇచ్చిన వరం

### -మాజీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్



చెక్కాల లక్ష్మణ్‌కు సన్మానం చేస్తున్న శివాలయనగర్ కాలనీ వాసులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
ప్రజలకు సేవచేయడం దేవుడిచ్చినవరంగా భావించాలని 15వవార్డు మాజీ కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అన్నారు. ప్రజాప్రతినిధిగా ప్రజలు ఎంచుకున్న తరువాత ఆబాధ్యత మరింత పెరుగుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. 15వవార్డ్ కౌన్సిలర్‌గా పదవీకాలం ముగిసిన సందర్భంగా శివాలయం నగర్‌కాలనీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం మాజీకౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ అతని సతీమణి శోభతో కలిసి కాలనీవాసుల నుండి ఘనసన్మానం పొందారు. పురాతనశివాలయం ఆవరణలో లక్ష్మణ్ దంపతులకు పూలమాలలు, శాలువాలువేసి సత్కరించి కాలనీ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను ప్రశంసిస్తూ పలువురు కొనియాడారు. ఈసందర్భంగా జరిగిన అభినందనసభలో లక్ష్మణ్ మాట్లాడుతూ 15వవార్డు అభివృద్ధికోసం నిరంతరం కృషి చేశానని, అవరోధాలు ఎదురైనా బాధ్యతతో వాటినిదాటి ప్రజాప్రతినిధిగా ప్రజలకు సేవలు అందించానని తెలిపారు. ప్రజాసమస్యలు పరిష్కారం కావాలంటే ప్రజల సహకారం తప్పకుండా ఉండాలని, అది శివాలయంకాలనీ వాసులు నిరూపించి ఎల్లవేళలా నాకు సహకారం అందించారని లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. పదవితో సంబంధంలేకుండా భవిష్యత్తులో ప్రజాసేవను నిస్వార్థంతో కొనసాగిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కౌన్సిలర్‌గా ఐదేళ్ల కాలపరిమితిలో శివాలయంకాలనీలో అనేక సమస్యలకు పరిష్కారం చూపానని లక్ష్మణ్ వివరించారు. ముఖ్యంగా పారిశుధ్యం, అంతర్గత రహదారుల అభివృద్ధి, వీధిలైట్ల అమరిక, మరమ్మత్తులు, అవసరమైన చోట కొత్త విద్యుత్తు స్తంభాలు, త్రాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటుతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు ఇప్పించినట్లు లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో కొట్ల వెంకటేష్, గాజుల రమేష్, అవ్వారి శివలింగం, కండె భాస్కర్, కండె సుమన్, జెజ్జాయిల నవీన్, కండె సాయి, పురం రాఘవేందర్, పూజారి చెరుకు శివ, మురళీధర్, బండ మల్లేష్, దొంతు సత్యనారాయణ, కృష్ణయ్య, గాజుల తిరుపతయ్య, గాజుల రాము, పెంటయ్య, అరుణ్‌నాయక్, వెంకటేష్, శ్రీనివాస్, కాకునూరి సురేష్, గాజుల రాకేష్, శ్రీరాములు, మహిళలు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టుకు విశేష స్పందన



టాలెంట్ టెస్టును ప్రారంభించిన పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, ఫిబ్రవరి15, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణంలో శనివారం తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టిఎస్‌ఎస్‌ఓ) ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్టుకు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల నుండి విశేషస్పందన లభించింది. ఉత్సాహంగా పాల్గొని విద్యార్థులు టాలెంట్ టెస్టును రాసారు. పట్టణంలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఫంక్షన్‌హాలులో జరిగిన టాలెంట్‌టెస్టుకు పదవతరగతి విద్యార్థులు పెద్దసంఖ్యలో హాజరైనారు. ప్రముఖ సంఘసేవకులు పాపిశెట్టి రాము ముఖ్యఅతిథిగా హాజరై ప్రశ్నాపత్రాలు విడుదలచేసి టాలెంట్ టెస్టును ప్రారంభించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ టాలెంట్‌టెస్ట్ ద్వారా విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడమే కాకుండా పోటీపరీక్షలలో నెలకొంటున్న భయాన్ని పారద్రోలవచ్చన్నారు. పోటీపరీక్షలలో పాల్గొనే విద్యార్థులకు భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రే సుదర్శన్, తెలంగాణ యూనియన్ ఫిలిం డాన్సర్ శంకర్, డివైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు పిప్పళ్ళ శివశంకర్, తిజుశర్మ, అవ్వారి శివలింగం, శ్రీరామ్, నరేష్, శ్రీశైలం, మీసాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారుని కలిసిన ఆర్‌బిఐఎల్ ఎండి



రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేం నరేందర్‌రెడితో ఆర్‌బిఐఎల్ ఎండి బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

**యాలాల, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
శనివారం రాష్ట్రప్రభుత్వ ముఖ్యసలహాదారు(ప్రజావ్యవహారాలు)వేం నరేందర్‌రెడ్డిని తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు, ఆర్‌బిఐఎల్ ఎండి బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. తాండూరు నియోజకవర్గ అభివృద్ధి, తదితర అంశాలపై వేం నరేందర్‌రెడ్డితో మాట్లాడినట్లు సమాచారం.

## బిజెపి ప్రధానశత్రువు మజ్లీస్

### -కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



భరత్‌గౌడ్‌ను సత్కరిస్తున్న కిషన్‌రెడ్డి, లక్ష్మణ్

**ముషీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
బిజెపికి ప్రధానశత్రువు మజ్లీస్ పార్టీనే అని, ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీని కీలుబొమ్మని చేసి ఆడిస్తున్న మజ్లీస్ కోరలు పీకాలంటే తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ముషీరాబాద్‌లోని కశీష్ ఫంక్షన్‌హాల్‌లో మహంకాళి, సికింద్రాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియమితులైన గుండగోని భరత్‌గౌడ్ బాధ్యతల స్వీకరణోత్సవం ఘనంగా నిర్వహించారు. చిక్కడపల్లి వెంకటేశ్వరస్వామి దేవాలయం నుండి ముషీరాబాద్ వరకు భరత్‌గౌడ్‌తో కలసి బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలుచేస్తూ బాణాసంచాతో, గజమాలలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సికింద్రాబాద్‌జిల్లా మాజీఅధ్యక్షులు శ్యాం సుందర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్‌లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఎక్కడ ఎన్నికలు జరిగినా పోటీచేసే మజ్లీస్‌పార్టీ తెలంగాణరాష్ట్రంలో మాత్రం కేవలం 7,8స్థానాలలో మాత్రమే పోటీ చేస్తూ, బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకుంటోందని ఆరోపించారు. హైదరాబాద్‌ను మజ్లీస్ నుండి రక్షించుకోవల్సిన అవసరం ఉందని, బిజెపి అధికారంలోకివస్తేనే అదిసాధ్యమవుతుందని అన్నారు. ఎక్కడబిజెపి అధికారంలో ఉంటే అక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని, తెలంగాణకోసం బలిదానాలు చేసిన అమరవీరుల ఆకాంక్షలు నెరవేరాలంటే బిజెపి అధికారంలోకి రాక తప్పదని అన్నారు. సికింద్రాబాద్ మహంకాళిజిల్లా అధ్యక్షునిగా నియమితులైన భరత్‌గౌడ్ నాయకత్వంలో సమష్టిగా కృషిచేసి, రాబోయే జిహెచ్‌ఎంసి ఎన్నికలలో అన్ని డివిజన్లలో విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ గత పదిసంవత్సరాల కాలంలో ఒక్క అవినీతి ఆరోపణలులేని పాలన అందిస్తున్న ఘనత బిజెపికే సాధ్యమయిందని అన్నారు. బిజెపిబలోపేతానికి భరత్‌గౌడ్‌కుటుంబం ఎన్నోత్యాగాలు చేసిందని, భరత్‌గౌడ్‌తండ్రి బిజెపి సిద్ధాంతాలకోసం పనిచేస్తూ ఉండగానే నక్సల్స్ చేతిలో హతమయ్యారని, అటువంటి కుటుంబంలోని వ్యక్తికి జిల్లా అధ్యక్షునిగా నియమించటం ఎంతో అభినందనీయమని కొనియాడారు. బిజెపిలో ఎప్పుడు ఎవరికి ఏపదవులు వస్తాయో తెలియదని, కేవలం అందరూ దేశంకోసం, పార్టీకోసం పనిచేసేవాళ్లు తప్ప స్వలాభంకోసం పనిచేసేవాళ్లు బిజెపిలో ఉండరని, అధిష్ఠానం ఆదేశాలమేరకు అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఆరు గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ అరగ్యారంటీని కూడా అమలు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌ను గద్దెదించి, బిజెపి జెండా తెలంగాణలో ఎగురవేయటమే లక్ష్యంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. రాబోయే సంస్థాగత ఎన్నికలలో గెలుపే, రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావటానికి పునాదులు కావాలని అన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన భరత్‌గౌడ్‌ను బిజెపినాయకులు ఘనంగా సత్కరించారు.

కార్యక్ర మంలో మాజీమంత్రి కృష్ణయాదవ్, మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బిజెపి అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, కార్పొరేటర్లు సుప్రియానవీన్‌గౌడ్, రవిచారి, పావని వినయ్‌కుమార్, రచనశ్రీ, సరళ, సుచిత్ర, దీపిక, బిజెపి నాయకులు పూసరాజు, బిజెపి పార్లమెంట్ ఇన్‌చార్జి రాజశేఖర్‌రెడ్డి, ఆరు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు పెద్దఎత్తున హాజరయ్యారు.

# పండుగలా సంత్ సేవాలాల్ జయంతి

### -ర్యాలీతో ఆకట్టుకున్న గిరిజనులు



ఆమనగల్లులో సేవాలాల్ జయంతిలో పాల్గొన్న టి.ఆచారి

**ఆమనగల్లు, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
గిరిజనుల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. శనివారం సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని మండలంలోని వివిధ గ్రామాల గిరిజనులు పెద్ద ఎత్తున ఆమనగల్లు పట్టణానికి తరలివచ్చారు. మాజీ ఎంపిటిసి బారాస పార్టీ పట్టణ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ జయంతివేడుకల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. జయంతివేడుకలకు రాష్ట్ర ఫుడ్‌కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, వెల్దండ మాజీ జడ్పిటిసి సభ్యురాలు ద్యాప విజితారెడ్డి, స్థానిక మాజీ జడ్పిటిసి నేనావత్ అనురాధపత్యానాయక్, మున్సిపాలిటీ మాజీచైర్మన్ రాంపాల్‌నాయక్, వివిధ రంగాల ప్రముఖులు హాజరైనారు. కల్వకుర్తి రోడ్డులోని సంత్ సేవాలాల్ ఆలయం వద్ద సేవాలాల్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రత్యేక జెండాలు కట్టుకుని పట్టణంలోని హైదరాబాద్-శ్రీశైలం ప్రధాన రహదారిపై డిజె సౌండ్‌తో భారీ ర్యాలీ నిర్వహించారు. భారీ ఎత్తున బాణాసంచా కాల్చి సందడిచేశారు. కార్యక్రమంలో పత్యానాయక్, దశరథ్‌నాయక్, రవీందర్‌నాయక్, కృష్ణానాయక్, శంకర్‌నాయక్, మండ్లి రాములు, సురేష్‌నాయక్, రమేశ్‌నాయక్, వినోద్‌నాయక్, రమేశ్‌నాయక్, చందులాల్, అమర్‌సింగ్, ప్రశాంత్, పవన్,శంకర్, మణిపాల్, గణేశ్‌నాయక్, రాంజా, విజయ్, శ్రీను, మహేశ్, నంగరియ, నరేశ్, దేవేందర్, రవి, దశరథ్, రఘునాయక్ తదితరులు ఉన్నారు.

**చంద్రాయణపల్లిలో....**
మున్సిపాలిటీపరిధిలోని చంద్రాయణపల్లి తండాలో శనివారం గిరిజనులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పురుషులు, మహిళలు, చిన్నారులుకలిసి తండాలో ర్యాలీ నిర్వహించి సందడిచేశారు. అనంతరం సంత్‌సేవాలాల్‌కు ప్రత్యేక పూజలుచేసి ఆరాధించారు. కార్యక్రమంలో రాగ్యానాయక్, సభావట్ శ్రీనునాయక్, గోపాల్‌నాయక్, రవినాయక్, పంతునాయక్, లస్కర్‌నాయక్, హేమ్లానాయక్, బిచ్యానాయక్, దేవుసింగ్‌నాయక్, సోమ్లానాయక్, పుల్యానాయక్, హర్యానాయక్, చందర్‌నాయక్, బీంజీ, టోపియా తదితరులు ఉన్నారు.

## మూట్ ట్రిబ్యునల్ పోటీలు నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి

### -హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రావణ్‌కుమార్




విజేతలకు అవార్డులను ప్రదానం చేస్తున్న జస్టిస్ శ్రావణ్‌కుమార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
మూట్ ట్రిబ్యునల్ పోటీలు చార్టెడ్ అకౌంటెంట్, లా విద్యార్థులకు చట్టపరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రావణ్‌కుమార్ తెలిపారు. శనివారం బిర్లా ప్లానెటేరియంలో ఏపి, తెలంగాణ టాక్స్ బార్ అసోసియేషన్ నాల్గవ మూట్ ట్రిబ్యునల్ పోటీల విజేతలకు అవార్డులను ప్రదానం చేసిన అనంతరం జస్టిస్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ టాక్స్‌బార్ అసోసియేషన్ ఈవృత్తిపరమైన పోటీలను నిర్వహిస్తున్నందుకు అభినందనలు తెలుపుతూ, ఇది సీఏ,లా విద్యార్థులతోపాటు నిపుణులందరికీ ఇటువంటి పోటీలలో పాల్గొనడంద్వారా వాదించడానికి,న్యాయపరమైన చతురతను పెంపొందించడానికి చక్కని అవకాశం ఇస్తుందన్నారు. మూట్ ట్రిబ్యునల్ పోటీలు అన్నిముఖ్యమైన చట్టపరమైననైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందని, ప్రొఫెషనల్ నెట్‌వర్క్‌లను పెంచుతుందని,విద్యార్థులను న్యాయశాస్త్రంలో విజయవంతమైన కెరీర్‌కు సిద్ధం చేస్తుందని పేర్కొన్నారు. ఆదాయపుపన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్, హైదరాబాద్‌జోన్ ఉపాధ్యక్షుడు విజయ్‌పాల్‌రావు మాట్లాడుతూ ఆదాయపుపన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్‌లలో కేసులు వాదించడానికి కొద్దిమంది సీనియర్ న్యాయవాదులు ఉన్నారని, జూనియర్ న్యాయవాదుల కొరత ఉందని, క్వాలిఫైడ్ చార్టెడ్ అకౌంటెంట్‌లు, జూనియర్ టాక్స్ అడ్వకేట్‌లు తమ వృత్తిపరమైన ప్రాక్టీస్‌లో కీలకమైన నైపుణ్యాలను అభివృద్ధిచేసుకొని ఆదాయపుపన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్ ప్రాక్టీస్ ప్రారంభించాలని కోరారు. కాగా ఈపోటీలలో పదిటీమ్‌లు పాల్గొనగా సిజెపి కన్సల్టెంట్స్ స్వర్ణపతకం, శ్రీరామమూర్తికో రజత పతకం, దహిమ కో కాస్యపతకం గెలుచుకున్నారు.కార్యక్రమంలో మూట్ ట్రిబ్యునల్‌పోటీలనిర్వహణ చైర్మన్ అమృత్‌కుమార్ కోట, అసోసియేషన్ అధ్యక్షులు హితేష్‌జైన్, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ వేముల, సలహాదారు రామ్‌దేవ్ బూత్రా, కోశాధికారి ఆశిష్‌జోషి తదితరులు పాల్గొన్నారు. ఆదాయపుపన్ను అప్పిలియట్ ట్రిబ్యునల్, హైదరాబాద్ జోన్, జ్యుడిషల్ సభ్యులు కె.నరసింహచారి, అకౌంటింగ్ సభ్యులు మధుసూదన్ సావ్డియా జడ్జిలుగా వ్యవహరించారు.

## ఛత్రపతి జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

### -బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి రాష్ట్ర ప్రభుత్వం సెలవురోజుగా ప్రకటించాలనిడిమాండ్‌తో వివిధ ఆర్గనైజింగ్ 100చోట్ల తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనుసంధానం చేస్తూ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని చత్రపతి శివాజీమహారాజ్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి చేతులమీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి హిందువు చత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్ర తెలుసుకోవాలన్నారు. నాడు మొగలుల అరాచకుల నుంచి విముక్తి కల్పించేందుకు హైందవ రాష్ట్రం స్థాపన లక్ష్యంగాచేసిన మహాయోధులు అని కీర్తించారు. రాష్ట్రప్రభుత్వం మైనార్టీలను ఒకవిధంగా, మెజార్టీ హిందూలను ఒకవిధంగా వ్యత్యాసంతో చూస్తుందని ఆరోపించారు. మెజార్టీవర్గం హిందువుల మనోభావాలను దృష్టిలోపెట్టుకుని చత్రపతి శివాజీ జయంతి ఫిబ్రవరి 19న సెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు సిడి చౌహన్ మాట్లాడుతూ, చత్రపతి శివాజీమహారాజ్ జయంతి ఉత్సవాలు సెలవురోజుగా ప్రకటించాలని, డిమాండ్ ఆన్లైన్ ఆఫ్ గ్లోబల్ హిందు ఫెడరేషన్‌లో లాగిన్‌కావాలని విజ్ఞప్తి చేశారు.

## నాగదేవత ఎల్లమ్మ, బొడ్రాయి ప్రతిష్ఠాపన

**మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త:**
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబానగర్‌లో శనివారం శ్రీ శివాంజనేయస్వామి దేవాలయ నవగ్రహ నాగదేవత ఎల్లమ్మ, గ్రామదేవత బొడ్రాయి ప్రతిష్ఠాపన వైభవంగా జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇంచార్జి తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మన దేశ సంస్కృతీసంప్రదాయాలు చాలా గొప్పవని తెలిపారు. దేవాలయం కమిటీసభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డిని శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనార్దన్, రావుల భాస్కర్, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, మల్లేష్‌యాదవ్,ఆనంద్, శ్రీనివాస్, శేఖర్, పంతుల బాలరాజ్, శ్రీకాంత్‌రెడ్డి, చిన్న, పాండుయాదవ్, భూషణ్, మల్లిఖర్జున్‌శర్మ, రాజ లింగం, మోహన్, అశోక్, బాలకృష్ణ, నాగేశ్వరరావు, సురేష్‌తోపాటు స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో సంత్‌సేవాలాల్‌మహారాజ్ 286వజయంతి ఉత్సవాలు బాబుల్‌రెడ్డినగర్‌లో శనివారం జరిగిన బంజారాల ఆరాధ్యదైవం సంత్‌సేవాలాల్‌మహారాజ్ 286వజయంతి ఉత్సవాలలో మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి ఆయన పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు గోపాల్, సంతుగౌడ్, నాయక్ కిషన్, నాయక్ క్రాంతికుమార్, సోమ్లానాయక్, భాస్కర్‌నాయక్, ఎల్‌ఐసి విజయ్‌కుమార్, లక్ష్మణ్‌నాయక్, నర్సియానాయక్, వెంకట్‌నాయక్, బాబునాయక్, రమేష్, జనార్దన్, ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, రావుల భాస్కర్, పాండుయాదవ్, శంకర్‌రెడ్డి, తలారి చిన్నతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఎస్‌ఓటి పోలీసుల వేధింపులు ఆపాలి ఇసుక లారీ యజమానులు

**అల్వాల్, మార్చి 15 ప్రభాతవార్త:**
వేబిల్లులు పేరుతో ఎస్‌ఓటి పోలీసులు వేదింపులకు గురి చేస్తున్నారని అల్వాల్ లారీ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం విజయ గణపతి లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్వాల్ పోలీసు స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఇసుక క్వారీలు నుంచి వే బిల్లులుతోనే లారీలు బయటకి వస్తాయని వారు స్పష్టం చేశారు. స్థానికంగా ఉన్న డిమాండ్ మేరకు లారీలోని సగం ఇసుక అమ్మిన తరువాత మిగిలినది ఓపెన్ స్థలాలలో డంప్ చేస్తామని తెలిపారు. డంప్ చేసిన వాటికి వే బిల్లులు ఇవ్వాలని ఎస్‌ఓటి పోలీసులు వేదిస్తున్నారని పేర్కొన్నారు. లారీలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులు చర్యలు వలన లారీలు యజమానులుతోపాటుగా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపారు. తక్షణం ఎస్‌ఓటి పోలీసులు తమ చర్యలను ఆపాలని అసోసియేషన్ అధ్యక్షుడు బల్వంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కన్నతండ్రిని చంపిన వ్యక్తికి జైలు

**షాబాద్, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:**
మద్యం తాగొద్దన్నందుకు కన్నతండ్రిని కొట్టిచంపిన కుమారునికి జీవిత ఖైదు పడ్డట్లు షాబాద్ పోలీస్ ఇన్స్పెక్టర్ కాంతరెడ్డి తెలిపారు. షాబాద్ పోలీసుస్టేషన్ ఆవరణలో గురువారం విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ..షాబాద్ మండలపరిధిలోని దామరపల్లిగ్రామానికి చెందిన బోకుల వెంకటేష్‌ను మద్యంతాగొద్దని తండ్రి రామయ్య మందలించాడు. దీంతో తండ్రిపై కక్ష పెంచుకున్న వెంకటేష్ తేదీ 4/11/22లో కర్రతో కొట్టిచంపాడు. నిందితునిపై కేసు నమోదుచేసి దర్యాప్తు నిర్వహించారు. వెంకటేష్‌పై నేరం రుజువుకావడంతో ఎల్బీనగర్ కోర్టు న్యాయమూర్తి కవిత నిందితునికి జీవితఖైదు విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు.